ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams "BHOOMI"
Office: Three Lines—72126
Phone: Editorial—72127

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుం...
క్యాలెండర్ ... నెం.మీ. వరకు ...
కంట్రాక్టు ... 12 నెలలు ...
కంపెనీ పెద్ద బోర్డులు ...
కంపెనీ అర్డర్లు వ్యాసాలు నెం.మీ.
స్టాండర్డ్ క్యాలెండర్ 33.00
కంట్రాక్టు 120 స్టాండర్డ్స్ 12 నెలలు 27.50
(పన్నులు 20% అదనం)
వివరాలకు :— అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఈ సీజనులో వెచ్చదనాన్ని అనుభవించండి !
* స్వెట్టర్లు * జెర్కిన్లు * పుల్‌ఓవర్లు
* దుప్పట్లు * పాల్స్ పురుషులు
* స్త్రీలు * పిలలకు
బూల్‌చంద్ అండ్ కంపెనీ
అబిడ్స్‌రోడ్. హైదరాబాద్‌ఫోన్: 36233
(Khan & Sons)

సంపుటి: 16 సంచిక 39 * సికిందరాబాద్ 10-11-1975 సోమవారం * 6 పేజీలు 25 పైసలు

స్వంత వనరుల ద్వారా స్వయం పోషకత్వ సాధన

ప్రధాని ఇందిర ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 9 (యు.ఎన్.ఐ.)

మన జాతీయ దృక్పథాన్నీ జీవన విధానాన్నీ మార్చడానికి ఏ దేశం ప్రయత్నించినా సహించేది లేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఉద్ఘాటించారు.

సుప్రీంకోర్టులో విజయం లభించినందుకు తనను అభినందించడానికి ప్రధాని నివాసగృహ ప్రాంగణంలో చేరిన అశేష జనసమూహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశం అన్నిరంగాలలోనూ స్వేచ్ఛను కోరుకున్నదని ఆమె అన్నారు.

ఏ విదేశ ప్రభావానికీ లోనుగాకుండా మనమనుసరించే మార్గాన్ని మనమే నిర్ణయించుకోవాలని ప్రధాని అన్నారు.

ప్రపంచ రాజ్యాల నుండి సహాయం తీసుకోగలంకాని మన దేశ భవిష్యత్తు మాత్రం మన స్వంత వనరులమీద మన సంకల్ప బలంమీద ఆధారపడి ఉందని ఆమె అన్నారు.

దేశ అభివృద్ధి కార్యక్రమాలకనుగుణ్యమయ్యే విధంలో విదేశీ సహాయం అత్యల్పమనీ స్వంత వనరులనుండే ఎక్కువ ఆదాయం 80 శాతం దాకా ఉంటుందని ప్రధాని స్పష్టం చేశారు.

స్వయం పోషకత్వం, సాంఘిక దురాదాయాల నిర్మూలన ప్రాధాన్యాన్ని నొక్కి చెబుతూ దేశంలో ఏ అభివృద్ధి జరిగినా వ్యతిరేకించడమే వృత్తిగా పెట్టుకున్న వారి తప్పును ప్రజలారా చెప్పి మేల్కొనవలసిన అని ఆమె ఉద్బోధించారు.

కొత్తగా వచ్చిన క్రమశిక్షణ ప్రజల నిత్యజీవితాలలో భాగం కావాలని కూడా ప్రధాని అన్నారు.

జాతీయ సమైక్యత, సంఘీభావం, క్రమశిక్షణసహకారం ద్వారా మాత్రమే ఇతోధిక ఉత్పత్తిని పొందించి స్వయం పోషకస్థితిని చేరుకోగలమని ఆమె అన్నారు.

వేదాల రచన తర్వాత జరిగిన వాస్తవ గాథ 'మహాభారతం'

పాట్నా, నవంబర్ 9 (యు.ఎన్.ఐ.)

వేదాలలో మహాభారతం ప్రస్తావన లేదు కాబట్టి మహాభారత గాథ వాస్తవంగా జరిగినదని అనడానికి వీలు లేదని కాల్పనికం కావచ్చని అనడం సరికాదని వేదసాహిత్యం రచన తర్వాత తనే మహాభారత గాథ జరిగినదని డి. సి. ఇయర్వాల్ సిన్సిరిటీ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ అనంతలాల్ ఠాకుర్ అభిప్రాయపడుతున్నారు.

మహాభారతంలో అగస్త్య కాలపు కోకా, అంటోనియో కాలపు సిరియా ప్రస్తావన కందని ఊహించడం కూడా తప్పుడు భావన మాత్రమేనని ప్రొఫెసర్ ఠాకుర్ వాదించారు.

మహాభారత సరిష్కృత సంపుటి ప్రాతిపదికగా ఇట్టి ఊహలకు తావు ఏర్పడినది కాని వేదాల లిఖిత ప్రతులను బట్టి కాదని ఆయన ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

అతి విశాలంగా లేని కురుక్షేత్ర సంగ్రామభూమిలో పద్దెనిమిది అక్షౌహిణుల సైన్యాన్ని నిలిపే అవకాశం ఉన్నదా? అనే వాదనలను ఖండించడానికి ముందు రాజగృహ నందులవద్ద కల సైన్యాన్ని గురించి "కలిసిన" చేసిన వర్ణనలను ఆధారంగా అంచనా వేసుకోవడం తగునని ప్రొఫెసర్ ఠాకుర్ సూచించారు.

ఉభయ పక్షాలకు చెందిన రాజులు తమ సైన్యాలతో హస్తినాపురానికి, ఉపప్లావ్యానికి స్వర్ణి కాలంలో చేరుకొనడం ఎలాసాధ్యమైంది అనే ప్రశ్నకు వంగీస్‌ఖాన్, తామర్లేన్ తమ సైన్యాలతో సుదూర ప్రాంతాలనుండి భారత దేశం మీదికి దండెత్తారని ఆయన ప్రశ్నించారు.

మహాభారతంలో ప్రస్తావించబడిన సూతులు, హూణులు, అభీరులు, సహస్రులు చరిత్ర రచనకు చాలాకాలం పూర్వమే భారత దేశంలో స్థిరపడినవని ప్రొఫెసర్ ఠాకుర్ సూచించారు.

ఋగ్వేద ఆర్యులకాలంలోనే భారత దేశంలో ఇనుమును సాధారణంగానే కాక శల్య చైర్యంలో కూడా ఉపయోగించే విద్యానాన్ని కలిగి ఉన్నారని, జనక అనే పదం కుటుంబ నామమని కుదువంశ రాజులలో పూర్వం కూడా పరీక్షితుడనే మరో రాజు ఉన్నట్టు శత పథ బ్రాహ్మణలో కలదని ఆయన వివరించారు.

గ్రామాల అభివృద్ధికి సమగ్ర కార్యక్రమం

సి. సుబ్రహ్మణ్యం సూచన

బెంగుళూరు, నవంబర్ 9 (యు.ఎన్.ఐ.)

దేశంలో గ్రామప్రాంతాల అభివృద్ధికి సమగ్రమైన కార్యక్రమం అవసరమని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు.

గ్రామప్రాంతాలలోమానవశక్తి విపరీతమైన సంపత్తిని సద్వినియోగం చేయగలిగేలా దూరదృష్టిగల స్పష్టమైన కార్యక్రమాన్ని రూపొందించడం అవసరమని ఆయన అన్నారు.

బెంగుళూరు డివిజన్‌లోని గ్రామ సర్వంచుల సమావేశాలకి నేడు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేస్తూ పై విషయాలు చెప్పారు.

గ్రామాల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను గ్రామస్థాయిలోనే ప్రతి ప్రాంతంలోనూ రూపొందించి వాటిద్వారా సమగ్రమైన జాతీయకార్యక్రమాన్ని నిర్ణయించడం అవసరమని ఆయన అన్నారు.

దేశంలోని పంచాయతీరాజ్ సంస్థలు తమద్వారా ప్రజలకు లభించే జీయువలసిన అభివృద్ధిని సాధించడంలో కీలకమైనవని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

దేశంలోని పేదరికాన్ని తొలగించడంలో నవాబుమ ఎదుర్కొనలేని పక్షంలో ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రజలు అమాంతంవదలి ఆయన అన్నారు. గ్రామాలలో ప్రాథమిక పెద్దగుడువాయాలు. రోడ్లు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం ద్వారా ఈసవాలును కొంతవరకు ఎదుర్కొనవచ్చునని ఆయన అన్నారు.అయితే దేశంలో సంపదను వృద్ధిచేసి దానిని దేశ ప్రజలందరికీ సమానమైన స్థాయిలో పంచిపెట్టడం జరిగినప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు.

ఆర్థికాభివృద్ధి సాంఘిక న్యాయం అనేవి వివాదాలుగా మార్చకుండిపోరాదని ఈ ఆశయాల సాధనకై ఉచ్చితమైన చర్యలు తీసుకొనడం అవసరమనీఆయనఅన్నారు.

గ్రామ ప్రాంతాలలో ఉత్పత్తుల పెరుగుదలద్వారా ప్రజల కొనుగోలు శక్తిపెరిగినారు తమకవసరమైన దుస్తులు, వసతి, ఆహారాన్ని లభింపజేసుకొనేట్లు చేయడం అవసరమని ఆయన అన్నారు.

గ్రామాలలోని సహజసంపదను మానవ శక్తిని సద్వినియోగం చేయగలిగేట్లు ప్రతి ప్రాంతంలోనూ ఉచ్చితమైన కార్యక్రమాలు అవసరమని ఆయన అన్నారు.

ఉత్పత్తుల పెరుగుదలద్వారా సంపదను వృద్ధిచేసినా దాని ప్రజలందరికీ సమానంగా పంపిణీ చేయగలిగేట్లుతగుదర్యదు తీసుకున్నప్పుడే పంచాయతీరాజ్ సంస్థలకు నూతన ప్రతిష్ఠ లభిస్తుందని వాటిపట్ల ప్రజలలో మరింతగా ఆదరణ పెరుగుతుందని ఆయన అన్నారు.

నూతన ఆర్థిక కార్యక్రమం ప్రజల్లో ఇటీవల ప్రజ్వరిల్లిన ప్రోత్సాహాన్ని కలుగజేస్తున్నదనీ ఈ ఉత్సాహమే పంచాయతీరాజ్ చరిత్రలో ఒకమైలురాయికావాలనీ ఆయన అన్నారు.

నగర ఫ్యాక్టరీలో తయారైన స్కూటర్లు రేపు విడుదల

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాదు, నవంబరు 9

రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ స్కూటర్స్ వారు తయారు చేసిన మొదటి బ్యాచ్ స్కూటర్లను ఈనెల 11వ తేదీన ఇక్కడికి దగ్గరలో కిలోమీటర్లదూరంలో జరిగేసభలో విడుదల చేస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూటర్ల కంపెనీ వ్యాక్టరీ భవనానికి పూజా వారంభోత్సవంచేస్తారు. ప్రస్తుతం ఈ సంస్థ మనకోసారోలో అర్వీస్ అవరణలోనే ఉత్పత్తి కార్యక్రమాన్నికొనసాగిస్తున్నది.

ఈ నెలాఖరు వచ్చే జూలై ఆఖరు వరకు 3 వేల స్కూటర్లను తయారు చేయాలని నిర్ణయించారని ఆయన అన్నారు. గ్రామాలలో ప్రాథమిక పెద్దగుడువాయాలు. రోడ్లు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం ద్వారా ఈసవాలును కొంతవరకు ఎదుర్కొనవచ్చునని ఆయన అన్నారు.అయితే దేశంలో సంపదను వృద్ధిచేసి దానిని దేశ ప్రజలందరికీ సమానమైన స్థాయిలో పంచిపెట్టడం జరిగినప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు.

ఆర్థికాభివృద్ధి సాంఘిక న్యాయం అనేవి వివాదాలుగా మార్చకుండిపోరాదనీ ఈ ఆశయాల సాధనకై ఉచ్చితమైన చర్యలు తీసుకొనడం అవసరమనీఆయనఅన్నారు.

గ్రామ ప్రాంతాలలో ఉత్పత్తుల పెరుగుదలద్వారా ప్రజల కొనుగోలు శక్తిపెరిగినారు తమకవసరమైన దుస్తులు, వసతి, ఆహారాన్ని లభింపజేసుకొనేట్లు చేయడం అవసరమని ఆయన అన్నారు.

గ్రామాలలోని సహజసంపదను మానవ శక్తిని సద్వినియోగం చేయగలిగేట్లు ప్రతి ప్రాంతంలోనూ ఉచ్చితమైన కార్యక్రమాలు అవసరమని ఆయన అన్నారు.

ఉత్పత్తుల పెరుగుదలద్వారా సంపదను వృద్ధిచేసినా దాని సమానంగా పంపిణీ చేయగలిగేట్లుతగుదర్యదు తీసుకున్నప్పుడే పంచాయతీరాజ్ సంస్థలకు నూతన ప్రతిష్ఠ లభిస్తుందని వాటిపట్ల ప్రజలలో మరింతగా ఆదరణ పెరుగుతుందని ఆయన అన్నారు.

నూతన ఆర్థిక కార్యక్రమం ప్రజల్లో ఇటీవల ప్రజ్వరిల్లిన ప్రోత్సాహాన్ని కలుగజేస్తున్నదనీ ఈ ఉత్సాహమే పంచాయతీరాజ్ చరిత్రలో ఒకమైలురాయికావాలనీ ఆయన అన్నారు.

50వేల ప్రాథమిక ఉపాధ్యాయులు హైదరాబాదు సభ

న్యూఢిల్లీ, నవంబర్ 9 (యు.ఎన్.ఐ.)

మన దేశంలో ఇవివరకెన్నడూ జరగనంత సంఖ్యలో ప్రాథమికోపాధ్యాయుల మహాసభలు ఈ నెల 22 నుండి 24 వరకు ఢిల్లీలో జరగబోతున్నాయి. 50 వేల నుండి 60 వేల మందివరకు ఉపాధ్యాయులు వీటిలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు.

ప్రధాని ఈ మహాసభలో ప్రసంగిస్తారు. సభలలో ప్రాథమికోపాధ్యాయుల కొత్త పాత్ర, నాన్‌ఫార్మల్ విద్య, పని అనుభవం, ఆరోగ్య విద్య, వ్యవసాయ విజ్ఞానం మొదలగు అంశాలు చర్చిస్తారని కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ డి. పి. యాదవ్ చెప్పారు.

ధాన్య రైతులకు మరి 10 కోట్లు కేంద్ర సహాయం

ఢిల్లీలో చర్చలఅనంతరంచౌకారావు ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 9 (పి.టి.ఐ)

నేటివంటకాలంలో రాష్ట్రంలోని రైతులు ఎకరాలమేరకు పరపతి సౌకర్యాలు కల్పించడానికి అదనంగా 10కోట్లమేరకు ... లభింపజేయాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ చౌకారావు నిన్న ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవనరామ్‌తో జరిపిన చర్చలలో ఈ విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని సానుకూలతతో పరిశీలిస్తామని కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ పి. సింధే హామీఇచ్చారని ఆయన విలేకరులకు చెప్పారు.

రాష్ట్రంలో ఖరీఫ్‌పంట ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ధాన్యం నాణ్యతను గురించిన నిబంధనలను మరింతగా సడలించాలని ఆయన కోరారు.

ఆహార కార్పొరేషన్ స్వయంగా ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని రైస్‌మిల్లులకు గోదాములను నెలకొల్పడం అవసరమని కూడా తాను సూచించినట్లు శ్రీ చౌకారావు తెలియజేశారు.

కలకత్తా-ఢాకా మధ్య విమానాలు నేడు పునః ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 9 (యు.ఎన్.ఐ)

కలకత్తా-ఢాకా మధ్య విమానాల రాకపోకలు రేపటి ఉదయం నుండి తిరిగి ప్రారంభం కానున్నట్లు ఇండియన్ ఎయిర్‌లైన్స్ అధికార ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు.

బంగ్లాదేశ్‌లో క్లిష్టమైన రాజకీయ పరిస్థితుల కారణంగా గత కొద్దిరోజులుగా కలకత్తా-ఢాకామధ్య విమానాల రాకపోకలు నిలిచిపోయాయి.

కలకత్తాలోని బంగ్లా విమాన్ యూనియన్ సంస్థ అధికార ప్రతినిధి మాత్రం తమ విమానం రాకపోకల పునరుద్ధరణకు గురించి ఖచ్చితంగా చెప్పలేదు.

రోడ్డుప్రమాదంలో ఒకరి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 9

సికిందరాబాద్ క్లాక్‌టవర్‌వద్ద ఈనెల 8వ తేదీన సాయంత్రం 7.30 గంటలకు ఒక పాదచారిని గుర్తుతెలియని జీప్ ఒకటి ఢీకొన్నది. గాయపడిన ఆ వ్యక్తిని గాంధీ ఆస్పత్రిలో చేర్చగా మరణించాడు.

చనిపోయిన వ్యక్తి ఎవరో తెలియరాలేదు. హిందువు, వయస్సు 45 సంవత్సరాలు ఉంటాయి. రంగుగడ్డాలు దరించి తెల్లని నిక్కరు, నీలిరంగు ప్యాంటు వేసుకొని ఉన్నాడు. అతన్ని గుర్తుపట్టే నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రిలోని శవాగారంలో ఉంచారు. వారిని ఆయన బంధువులైతే అన్వేషిస్తున్నారు.

అదేరోజు సాయంత్రం 6 గంటల రోడ్డుపై ఒకరారీ ఒక పాదచారిని ఢీకొనగా తీవ్రంగా గాయపడినాడు. గాయపడిన వ్యక్తి సికిందరాబాద్ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్‌లో పనిచేసే ఎస్. మోహన్ అనీ, పరిస్థితి క్లిష్టంగానే ఉన్నదని తెలుస్తున్నది.

విశాఖ - పోర్ట్‌బ్లేర్ మధ్య నౌకాయానం వచ్చేనెల ప్రారంభం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, నవంబర్ 9

పోర్ట్‌బ్లెయిర్, విశాఖపట్నం రేవుల మధ్య ప్రయాణీకుల నౌకాయానాన్నివచ్చే నెలలో పున: ప్రారంభించాలని భారత షిప్పింగ్ కార్పొరేషన్ నిర్ణయించింది. రెండేళ్ళక్రితం ఈ సర్వీసులను ప్రారంభించారు. పోర్ట్‌బ్లెయిర్ ఆంధ్రసంఘం పెక్కుసార్లు విజ్ఞప్తి చేసిన మీదట ఈ సర్వీసులను గతయేడాది విలిపివేశారు.

ఈ సర్వీసుల పునఃప్రారంభవిషయమై కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కేంద్ర షిప్పింగ్ రవాణాశాఖ మంత్రిమహాంకర్ దీక్షిత్‌తో ఇటీవల చర్చలు జరిపారు.

హర్యానా రాష్ట్రానికి చెందిన ప్రయాణీకుల నౌక ఒకటి డిసెంబర్ 26వతేదీన పోర్ట్‌బ్లెయిర్ రేవులో బయలుదేరి 28 వ తేదీన ఇక్కడకు వస్తుంది.

అన్నిరంగాలకు ఆర్థిక కార్యక్రమాల విస్తరణ

నగరఫాసిస్టు వ్యతిరేక సభ తీర్మానం

హైదరాబాద్, నవంబర్ 9 (పిటిఐ)

నగరంలో రెండు రోజులపాటు జరిగి నేడు ముగిసిన ఫాసిస్టు వ్యతిరేక మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని సమర్థించింది. సమర్థింపుతంగా అమలు జరపడమేకాక, అన్ని రంగాలలోని ప్రజాహిత కార్యక్రమాలకూ దీనిని విస్తరింపజేయడమే సువ్యవస్థగల రాజకీయ పార్టీలు, అభ్యుదయవాదులు, ఫాసిస్టు వ్యతిరేకులు నిర్వహించవలసిన ప్రముఖ కర్తవ్యమని పేర్కొన్నది.

దేశంలోని అభివృద్ధి విరోధకులు విదేశీయ దుష్టశక్తులు కుతంత్రాలను సమర్థ్యం చేయడానికి దేశీయులు, ప్రజాస్వామ్యవాదులు, శాంతి కాముకులు, తమ శక్తులు నిస్సంకోచంగా సంఘటితం చేయడం అవసరమని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

జనతాఫ్రంటు, కె.యం.ఎల్.పి. సంబంధాలు

చిమన్ భాయి హెచ్చరిక

అహమదాబాద్, నవంబరు 9 (యు.ఎన్.ఐ)

జనతాఫ్రంటు మంత్రివర్గ పతనంతో తమ పార్టీకి అసక్తి లేదని మాజీ ముఖ్యమంత్రి కిసాన్ మజ్దూర్ లోకపక్ష నాయకుడు శ్రీ చిమన్‌భాయి పటేల్ నేడిక్కడ అన్నారు.

అయితే ప్రస్తుత ఫ్రంటు ప్రభుత్వానికి తమ పార్టీ బేషరతుగా ఇస్తున్న సమర్థన విషయం అవసరమనుకున్నప్పుడు పునః పరిశీలించగలమని ఆయన హెచ్చరించారు.

రానున్న పంచాయతీ ఎన్నికలు, అహమదాబాద్ మునిసిపల్ ఎన్నికలలో కలిసి పోటీ చేయడానికి జనతాఫ్రంటు ఇచ్చిన ఆహ్వానాన్ని తమపార్టీ అంగీకరించినదని ఆయన అన్నారు.

వచ్చే జనవరిలో చిన్నపత్రికల జాతీయ మహాసభ

హైదరాబాద్, నవంబరు 9 (పి.టి.ఐ)

అఖిలభారత చిన్నపత్రికలు, మధ్యతరగతి పత్రికలసంస్థ ఆంధ్రప్రదేశ్‌శాఖ సమావేశం మొన్న ఇక్కడి సంస్థ అధ్యక్షులు "మిలాప్" పత్రిక సంపాదకులు శ్రీ యుద్ధవీర్ అధ్యక్షతన జరిగింది. 1976 జనవరి రెండవవారంలో హైదరాబాదులో అఖిలభారత సమ్మేళనం ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయంగైకొన్నారు.

ఈ విషయంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల్ని సంప్రదించి అవసర తర్యదుతీసుకోవడానికి సంస్థ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ మొయినీపాషా (అంగారే పత్రిక ఎడిటర్)కు సమావేశంఅధికారమిచ్చింది.

చిన్నపత్రికలకు తోడ్పడుతున్నందుకు ముఖ్యంగా చిన్నపత్రికల ప్రకటన రేట్లను హెచ్చించినందుకు సమావేశం ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు సమాచార శాఖమంత్రి శ్రీ పి. రంగారెడ్డి సమాచార శాఖడైరెక్టరు శ్రీమతిరాజ్యంసిన్హాలను అభినందిస్తూ ఒక తీర్మానం ఆమోదించింది.

నేటి సమావేశంలో పాల్గొన్న వారిలో అఖిలభారతసంస్థ సీనియర్ ఉపాధ్యక్షులు దక్కన్ క్రానికల్ సంపాదకులు ఆంధ్రభూమి పార్ట్‌నర్ శ్రీ కె.ఆర్. పట్టాభిరామ్, రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులు రహమ్ గూయ దక్కన్ ఎడిటర్ శ్రీ సయ్యద్ ఏ కాదుద్దీన్ ఇంకా శ్రీ డి. ఎస్. బాన్వోటి హిందీమిలాప్ కార్యదర్శి అంగారే ఎడిటర్ శ్రీ మొయినీ పాషా, శ్రీ ఎం.ఎ.రహ్మాన్ (నవ్యాంధ్ర) శ్రీ వసంతరావు (ముషీరాబాద్ న్యూస్), శ్రీ మాన్‌దండ్ కౌశిక్ (అజంతా) ప్రభృతులు ఉన్నారు.

స్పానిష్ సహారాలో సైన్యాలకు అండగా యుద్ధనౌకలు సిద్ధం

మాడ్రిడ్, నవంబరు 9 (రాయిటర్)

స్పానిష్ సహారాలో యుద్ధం సంభవించే పక్షంలో అక్కడఉన్న స్పానిష్ సైనికులకు సహాయపడడానికై 16 స్పానిష్ యుద్ధ నౌకలు నేడు ఉత్తర ఆఫ్రికా తీరానికి చేరుకున్నాయి.

మొరాకోరాజు హసన్ పిలుపునందుకొని 16లక్ష 60వేల మంది మొరాకో పౌరులు స్పానిష్ సహారాపై తమ హక్కును ప్రకటించుకొనడానికై సరిహద్దులు దాటిలోపలికి ప్రవేశించారు.

ఎల్ అయున్. (స్పానిష్ సహారా) నవంబరు 9 (ఎ. పి. పి.)

ఉత్తర ప్రాంతంగుండా మొరాకో శాంతి యాత్రికులు స్పానిష్ సహారాలోకి ప్రవేశించడానికి అవసరాన్నివదలి స్పానిష్ ప్రభుత్వం తమ ఉద్యోగులనూ ఎల్‌అయున్‌లోని తమఅధికారులను బ్యారాలోని పౌరులను సంరక్షించుకొనే ప్రయత్నాలు చేస్తున్నట్లు మొరాకోరాజధానివారు తెలియజేశారు.

సోషలిస్టు, అలీనదేశాల ఉమ్మడిశక్తితో త్వరలో పాసిజం నిర్మూలన

రక్షణ మంత్రి స్వరణ్‌సింగ్ ప్రకటన

జలంధర్, నవంబర్ 9 (యు.ఎన్.ఐ)

హీనపరిస్థితి, జరిగిన రాజ్యాంగ ఉమ్మడి శక్తి ఫాసిస్టు, సామ్రాజ్యవాద శక్తులను త్వరలో అంతమొందించ గలదని రక్షణ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడిక్కడ అన్నారు.

ఫాసిస్టు వ్యతిరేక మహాసభలో ప్రసంగిస్తూ మన దేశం ప్రజాస్వామిక మార్గాన్ని ఎంచుకున్నదనీ సర్వజనామోదంతో పోషణాన్ని పారిందడం లక్ష్యంగా పెట్టుకున్నదని సోషలిజంద్వారా పేద ప్రజల జీవన స్థాయి పెరిగి దేశంలో ఫాసిస్టు శక్తులు అంతరించి పోగలవని ఆయన అన్నారు.

జాతీయ అంతర్జాతీయ సమస్యలపై సోషలిస్టు దేశాలను సమర్థించినంత మాత్రాన దేశం జరీన విధానాన్ని వదలివేసినట్లు కాదనికూడా ఆయన అన్నారు.

ప్రధాని ఎన్నిక కేసులో అలహాబాదు హైకోర్టు తీర్పు కారణంగా అత్యవసర పరిస్థితి విధించవలసి వచ్చిందనడం సమంజసం కాదనీ అయితే తీర్పు ఫాసిస్టుశక్తులు తమ కార్యకలాపాలను త్వరితగతి చేయడానికి ప్రోత్సాహం చేకూర్చినదని ఆయన అన్నారు.

అత్యవసర పరిస్థితి విధించడంమంచిదే అయినదని తర్వాత వచ్చిన పరిణామాలు రుజువు చేశాయని దరలను అదుపులో పెట్టడం, క్రమశిక్షణ అలవడడం, పరిపాలనా యంత్రాంగం చక్కబడడం, ఉత్పత్తి పెరగడం మొదలైన వత్పలితాలు కలిగాయని ఆయన వివరించారు.

నిత్యావసర వస్తువుల ఉత్పత్తికి హెచ్చుప్రాధాన్యం

బెంగుళూరు, నవంబర్ 9 (యు.ఎన్.ఐ)

పన్నులు మినహాయింపు లేదా తగ్గింపు నకై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేకన్నా, సమాజ శ్రేయస్సుదృష్ట్యా పరిశ్రమాధిపతుల అవసరాలు తీర్చే వస్తువుల ఉత్పత్తిపట్ల శ్రద్ధవహించాలని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పిన్నపారిశ్రామికవేత్తలకు సూచించారు.

నూతన ఆర్థిక కార్యక్రమం అమలుపై ఇక్కడి ఏర్పాటయిన రెండురోజుల సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పైమాటలు చేశారు.

కర్ణాటక వాణిజ్య, పారిశ్రామిక మండలం సమావేశ్య దీనిని ఏర్పాటు చేసినది.

ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా మార్కెట్లు పెరిగినప్పటికీ ఎగుమతులు మాత్రం గణనీయంగా పెరిగాయని ఆయన అన్నారు. ఎగుమతులకు వీలైన ఉత్పత్తుల సాధనకు ఉద్దేశించి చేసే ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

మణిసాకర్యాల ఎగుమతులను మంత్రివర్గం చేసి, హెచ్చుమొత్తంలో రుణాలు మంజూరు చేయాలంటూ పారిశ్రామికవేత్తలు, పరిశ్రమలు ప్రభుత్వంపై ఎప్పటికప్పుడు ఒత్తిడితెస్తూ వస్తున్నారు. కాని దీనివల్ల ద్రవ్యోల్బణ పరిస్థితి ఏర్పడుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం అభిప్రాయపడ్డారు.

మా పాఠకులకు మనవి

కె. రాధాకృష్ణమూర్తి, న్యూస్ ఏజంట్, కెరాఫ్ సెంటర్, ఏంజల్ టాకీస్ దగ్గర, నర్సరావుపేట, గుంటూరుజిల్లా గారిని మాదినపత్రికలు దక్కన్ క్రానికల్ (ఇంగ్లీషు), ఆంధ్రభూమి (తెలుగు)కు మా ఏజంటుగా నియమించాము. పాఠకులు తమకు కావలసిన పత్రికలకు మా ఏజంటును సంప్రదించ గోరుతున్నాము.

సర్క్యులేషన్ మేనేజర్

అన్ని రకముల పైరులకు, నారులకు ఏ దశలోనైనా వాడవచ్చును!

గ్రో గ్రో గ్రో

"జల్ద్ గ్రో" ఎకరమునకు 840 గ్రాములు 270 లీటర్ల నీళ్ళతో చల్లుము.

(మొక్కలకు అవసరమైన ఆహారము)

తయారీదారులు: జల్ద్‌గ్రో కంపెనీ, సికిందరాబాదు-3

ఆంధ్రప్రదేశ్ మరియు బరిస్వాకు సోల్‌డిస్ట్రిబ్యూటర్లు:

ఎస్. వి. ఎస్. గురునాథ్

రావిచెట్టువీధి, విజయవాడ-3

శాఖ: జల్ద్‌గ్రో కంపెనీ, సికిందరాబాదు-3

ఒరిస్సాముఖ్యమంత్రి శ్రీమతి నందినీసత్పథి ఈ నెలరిన గాంధీభవన్‌లోని ఫాసిస్టు వ్యతిరేక మహాసభలో ప్రసంగిస్తున్న దృశ్యం. సభకు అధ్యక్షత వహించిన రెవెన్యూ మంత్రి శ్రీ పి. నర్సారెడ్డి, విద్యామంత్రి శ్రీ ఎస్. వి. కృష్ణారావు, కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్యగార్లను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

పాకిస్తాన్‌తో మామూలు సంబంధాలకై కృతనిశ్చయంతో ఇండియా కృషి

విదేశపర్యటన ముగించుకొని వచ్చిన విదేశాంగమంత్రి చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 9 (పి.టి.ఐ)

ఈనెలకే చెప్పుకోదగినంతగా ఆయుధాలు సమకూర్చుకున్న పాకిస్తాన్‌కు ఏదేశంనుండి మరింతగా ఆయుధాలు సరఫరాకావడంవల్ల ఆంక్షలనవిలిబుచ్చడంలో భారత ఆమనిస్తానల మధ్య "ఒకరకమైన ఏకీభావం" కలదని విదేశాంగమంత్రి శ్రీ వై.బి. చవాన్ వెల్లడించారు. ఆఫ్ఘనిస్తాన్ ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరాట్స్‌లలో వర్యటనముగించుకొనివచ్చినందర్భంగా ఆయన నిన్న ఇక్కడ విలేకరులతోమాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

అయితే పాకిస్తాన్‌తో తమకుగల విభేదాలన్నింటినీ శాంతియుతమార్గంలో సంభాషణలద్వారా పరిష్కరించుకోవాలని ఆఫ్ఘనిస్తాన్ కోరుకున్నట్టు తనకు స్పష్టంగా కానవచ్చిందని శ్రీ చవాన్ చెప్పారు. ఇందుకు అనువైన వాతావరణం కోసం ఆఫ్ఘనిస్తాన్ ఎదురుచూస్తున్నట్లు ఆయన చెప్పారు. పాకిస్తాన్‌తో మామూలుసంబంధాల ఏర్పాటుకు ఇండియా "ఒత్తులో. కృతనిశ్చయంతో" కృషి చేయగలదని శ్రీ చవాన్ అన్నారు.

ఇరాన్ నాయకులతో అంతర్జాతీయ పరిస్థితిని గురించి ముఖ్యంగా ఉపఖండం సింధుశాఖ దేశాలు, మధ్యప్రాచ్యం సమస్యల గురించి చర్చించినట్లు శ్రీ చవాన్ చెప్పారు. హిందూ మహాసముద్ర తీరస్థ దేశాల మధ్య సహకారం పెంపొందించే విషయంలో ఇండియాతో సహకరించే అభిప్రాయాలను వారు వ్యక్తం చేసినట్లు ఆయన వివరించారు.

సింధుశాఖదేశాలలోఆర్థికాభివృద్ధి కార్యకలాపాలు త్వరితగతిని సాగుతున్నాయని ఇందువల్ల ఆదేశాలకు సాంకేతిక పరికరాల సరఫరాకు ఇండియాకు అవకాశాన్ని కలిగించిందని ఆయన అన్నారు. ఈదేశాలతో వాణిజ్య సాంకేతిక సహకారానికి మంచి అవకాశంగలదని ఆయన చెప్పారు. సంధారా, సిమెంటు, టి. బియ్యం మున్నగు సరకులు ఈదేశాలకు ఇండియా ఎగుమతి చేయవచ్చునని ఆయన చెప్పారు.

ఎమిరాట్స్‌లో సంయుక్త ప్రకటన

విదేశాంగ మంత్రి శ్రీ వై. బి.చవాన్ అరబ్ ఎమిరాట్స్‌లో మూడురోజులపర్యటన నముగించినసందర్భంగానిన్న ఉభయ దేశాల సంయుక్త ప్రకటన చేశాయి పారుగుదేశాలతోస్నేహసహకారాల ఏర్పాటుకై భారతదేశం సాగించిన కృషిపరితంగా ఏర్పడిన పరిణామాలవల్ల ఏమిరాట్స్ నాయకులు ఈ ప్రకటనలో హర్షాన్ని వెలిబుచ్చారు. ఉపఖండంలో శాంతి సుస్థిరతల స్థాపనకు ఉపఖండ దేశాలమధ్య స్నేహవాతావరణం నెలకొనవలసిఉందని ఎమిరాట్స్ అభిప్రాయపడింది.

సంక్షేమ పథకాల అమలు ద్వారా ప్రధానికి మద్దతు

నినాదాలకు స్వస్తి చెప్పాలని ప్రజలకు కేంద్రమంత్రి పాయ్ సూచన

హాస్లీ, నవంబర్ 9 (యు.ఎన్.ఐ.)

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలులో పాల్గొనడం ద్వారా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి మరింత బలం చేకూర్చాలని కేంద్ర ఫారిశ్రమల మంత్రి శ్రీ టి.ఎ. పాయ్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

'జాగ్రత్త ప్రకాశ్' అధ్యక్షతన గత రాత్రి జరిగిన గౌరవార్థం ఇక్కడ ఏర్పాటయిన ఒక సభలో మాట్లాడుతూ, దేశపురోభివృద్ధికి ఎంతోకొంత నిర్మాణాత్మక కృషి చేయడానికై ప్రయత్నం సమయం అన్ని మైనదని ఆయన అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధీ చేపట్టిన కార్యక్రమాలలో పాల్గొనగా పాల్గొనకుండా ఆమెకు అడుగులంగానివాదాలుచేయడం, ఈరేగింపులు తీయడంవల్ల లాభమేమిటని ఆయన ప్రశ్నించారు.

సుబ్రహ్మణ్యం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదనుకుని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పువల్ల కక్షితంమైన నాయకత్వం మనకు మెగిలిపోయినదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఢిల్లీలో నిన్న ఒక సభలో మాట్లాడుతూ అన్నారు.

దేశాన్ని, దేశఆర్థికవ్యవస్థను సక్రమ మార్గంలోకి మళ్ళించే పెద్ద కార్యక్రమాలు అమలుజరపడానికై ఇపుడు అవకాశాలు హెచ్చాయని ఆయన అన్నారు.

రామనివాస్ మిర్డా

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికల వివాదంపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పువల్ల దేశంలో ఉద్రిక్తతలు లగ్గి సుస్థిరపరిస్థితి ఏర్పడడానికి అవకాశం కలిగినదని కేంద్ర రక్షణ ఉత్పత్తుల మంత్రి అభిజాతభారత పార్టీ శాంతిసమితి అధ్యక్షుడు శ్రీ రామనివాస్ మిర్డా నిన్న ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ ఒక ప్రకటనలో అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని మంచిగలవారిలు మన్నవారికి ఈ తీర్పు వల్ల గట్టిదెబ్బ తగిలిందని ఆయన అన్నారు.

నూలుమిల్లుల సమస్యా

ఎన్నికలకేసులో గెలుపొందిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని హ్యూమన్‌హార్స్ కంగా అభినందిస్తూ భారత నూలుమిల్లుల సమస్యా అధ్యక్షుడు శ్రీ బాలకృష్ణ హరి వల్లభదాస్ బొంబాయి నుండి నిన్న ఒక టెలిగ్రాం పంపారు.

ముస్లింలీగ్

అఖిలభారత ముస్లింలీగ్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్. మహమ్మద్‌కోయా సుప్రీంకోర్టు తీర్పును భారతప్రజాస్వామ్య విజయంగా అభివర్ణించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తన ప్రగతికామక కార్యక్రమాలను సరాటంకంగా అమలు జరపవచ్చునని ఆయన నిన్న కోజికోడ్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు. ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమానికి ఆయన సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

దేవరాజ్ అర్స్

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ పెక్కుమంది పార్లమెంటుసభ్యులు ఇతర నాయకులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని ఢిల్లీలో కలుసుకొనిఅభినందనలు తెలిపారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ రాధారమణ్ నాయక్‌తోసహా ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ కాంగ్రెస్‌సభ్యులు ప్రధానిని కలుసుకొని అభినందన పురస్కరంగా పుష్పమాలలు వేసారు.

పందలు వేలాదిమంది స్త్రీ, పురుషులు బాలలు శ్రీమతి ఇందిరాగాంధి ఇంటికి వెళ్ళి అభినందనలు తెలిపారు.

ఢిల్లీ గుడ్డూద్వారా పబ్లంబర్ కమిటీ ఎన్నికల కేసులో ప్రధాని విజయంపట్ల హర్షం ప్రకటించినది.

రాయబరేలీలో ఊరేగింపు

ఎన్నికల కేసులో ప్రధాని ఇందిర విజయంపట్ల హర్షం వ్యక్తపరచుతూ జిల్లా కాంగ్రెస్‌కమిటీ ఆధ్వర్యాన రాయబరేలీలో నిన్నప్రాయోపవేశమైన ఊరేగింపు జరిగినది ఆ తర్వాత జరిగిన బహిరంగ సభలో ప్రధానిఅభినందిస్తూ వక్తలుప్రసంగించారు

తమిళనాడు కాంగ్రెస్

రిజిస్టర్డ్ పార్టీ

ఎన్నికల కేసులో విజయం సాధించిన ప్రధాని శ్రీమతి గాంధిని తమిళనాడు కాంగ్రెస్ రిజిస్టర్డ్ పార్టీ అభినందించింది.

ఉత్తరప్రదేశ్

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పువల్ల హర్షం వ్యక్తంచేస్తూ ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాలలో ఊరేగింపులు, సభలు సమావేశాలు జరిగాయి.

దళితపాంథర్

ప్రధాని శ్రీమతి గాంధి ఎన్నికలకేసులో సాధించిన విజయం "వామపక్ష తీవ్రవాదులు, మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు"కు చావుదెబ్బ వంటిదని దాదాపు లోని దళిత పాంథర్ సంస్థ అభివర్ణించినది

శశికళా కాకోడ్కర్

ఎన్నికల కేసులో గెలుపొందిన ప్రధాని ఇందిరను అభినందిస్తూ గోవా ముఖ్యమంత్రి శ్రీమతి శశికళా కాకోడ్కర్ ఒక టెలిగ్రాం పంపారు.

ములపురం సమీప గ్రామంలో పోలీస్ కానిస్టేబుల్ హత్య

మల్లపురం, నవంబర్ 9 (పి.టి.ఐ)

ఇక్కడికి 20 కిలోమీటర్ల దూరంగల పారమ్బిల్ గ్రామంలో గత రాత్రి కొంతమంది వ్యక్తులు ఒక కానిస్టేబుల్‌ను కత్తులతో పొడిచి చంపారు.

మరో ఇద్దరు కానిస్టేబుళ్లు కూడా కత్తిపోట్లకు గురిఅయ్యారు. వారిని ఆస్పత్రిలో చేర్చించారు.

ఒక కేసు గురించి విచారణ జరపడానికై వెళ్లినపుడు ఈ సంఘటన జరిగినది.

ఇక్కడికి నుండి పోలీస్ బలాలన్ని ఆ గ్రామానికి పంపించారు.

పాలస్తీనాజాతీయుల పునరావాసానికై సమితి కమిటీ

సర్వ ప్రతినిధి సభకు అధ్యక్షత వహించిన రాజకీయ సమితి, నవంబర్ 9 (యు.ఎన్.ఐ)

ఇదివరలో నాలుగుమార్లు ఎత్తివేసినట్లుగా యుద్ధాలలో ఇజ్రేల్‌నుండి ఆక్రమించిన పాలస్తీనా జాతీయుల పునరావాసానికి కృషిచేయడానికై ఒక కమిటీని ఏర్పాటుచేయాలని ఐక్యరాజ్య సమితిలోని 46 దేశాలు సర్వ ప్రతినిధి సభకు విజ్ఞప్తి చేశాయి.

పాలస్తీనా జాతీయులకు స్వాతంత్రము, స్వయం నిర్ణయాధికారం, సార్వభౌమాధికారాలు లభించజేయడానికి ఈ కమిటీ కృషి చేస్తుంది.

బీర్సాయిపేట సర్పంచ్ తొలగింపు

ఉట్నూరు, నవంబర్ 9

అదిలాబాద్ జిల్లాలో బీర్సాయిపేట పంచాయతి సర్పంచ్‌పై అవిశ్వాసతీర్మానాన్నను పంచాయతి సభ్యులను కాపాడుతున్నారన్న అభియోగంపై పదవినుండి తొలగించారు. ఉపసర్పంచ్ శ్రీ అబ్దుల్‌లతీఫ్ సర్పంచ్‌గా పదవీ స్వీకారం చేశారు. ఉట్నూరుసమితి పంచాయతీల విస్తరణాధికారి శ్రీ ఎస్. ఎమ్. ఉస్మాన్‌ఖాన్ ఈ సంగతిచెప్పారు.

ప్రజాజీవితం

5వికెట్లకు 431 స్కోరువద్ద భారతజట్టు అయిడిక్లేర్

హైదరాబాద్, నవంబర్ 9 (యు.ఎన్.ఐ)

శ్రీలంక భారత క్రికెట్ జట్టుమధ్య ఇక్కడి నాల్లబజార్ స్టేడియంలో జరుగుతున్న రెండో అనధికార టెస్టుమ్యాచ్‌లో నేడు ఆదివారంరోజున భోజన విరామసమయం ముగిసిన పిమ్మటనే భారతజట్టు తన మొదటి ఇన్నింగ్స్. స్కోరును 5 వికెట్లనష్టానికి 431పరుగులవద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్‌జునేజ్ గవాస్కర్ 215 పరుగుల స్కోరు చేయడంలో భారత జట్టు డిక్లేర్ చేయగల స్కోరుదారాలించింది. గవాస్కర్‌తో అట ప్రారంభమయిన 407 పరుగుల వరకూ బ్యాటింగ్‌లోఉన్నారు. గవాస్కర్ అవుటయ్యే సరికి భారతజట్టు స్కోరు 400 పరుగులు. వికెట్ 11పరుగులు చేశారు.

స్కోరు వివరాలు:

సునీల్‌గవాస్కర్–సి. డి. హెయిన్–బి.పి.డి సిల్వా–203.

డి. వెంగ్సార్కర్–సి.బి.ఎపాత్–1.

పార్థసారథి శర్మ– సి.రణసింఘే–బి. ఎస్.డి.సిల్వా–23.

జి. ఆర్. విశ్వనాథ్ – బి. అజిత్ డిసిల్వా–117.

ఏ. డి. గాయక్వాడ్– బి.సి.రాన్సెల్–బి.ఎపాత్–30.

అమర్‌నాథ్–బ్యాటింగ్–33.

మదన్‌లాల్–బ్యాటింగ్–12.

ఎక్స్‌ట్రా–12

వికెట్ల పతనం:

1/3, 2/57, 3/272, 4/359, 5/400.

బౌలింగ్ వివరాలు:

ఎపాత్–22–4–75–2.

రణసింగ్–9–1–36–0.

డేవిడ్ హెయిన్–5–0–11–0.

సహబందు–22–6–48–0.

ఎం. డి. సిల్వా–30–18–28–2.

పి. డి. సిల్వా–42–14–147–1.

ఉత్తమ క్రికెట్ క్రీడాకారులకు అవార్డులు

బొంబాయి, నవంబర్ 9 (యు.ఎన్.ఐ)

భారత క్రీడాపత్రికల్ ప్రస్తుతం జరగనున్న స్టేడియంలో ఉత్తమ క్రికెట్ క్రీడాకారులకు అవార్డులు ఇవ్వనున్నట్లు భారత క్రీడాపత్రికల్ ప్రకటించినవి. ఇందుకు సంబంధించి ఇటీవల ఆటగాళ్ళు ఇచ్చిన అభిప్రాయాలు ఇవ్వనున్నట్లు వారు దినపత్రిక ఒకటి ప్రకటించింది.

దేశంలో ఎరువుల ఉత్పత్తి హెచ్చింపు

న్యూఢిల్లీ, నవంబర్ 9 (పి.టి.ఐ)

దేశంలోని ఎరువుల కర్మాగారాలలో ఈ సంవత్సరాంతంలో నెలకొన్న స్థాయిలోనే ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. వర్షపాత లభ్యత సంతృప్తికరంగా లేని ఏడు రాష్ట్రాలలో 6 రకాల ఎరువుల ఉత్పత్తి హెచ్చుపడి.

ఈ ఏడు మొదటిత్రైమాసికంలో నత్రజని ఉత్పత్తి 7శాతం 51వేల టన్నులమేరఉంది అంతకుముందు సంవత్సరం ఇదేకాలంలో జరిగిన ఉత్పత్తికంటె ఇది 28పాయింట్ 5శాతం అధికం.

స్వయం ఉపాధి పథకం క్రింద లారీ బహూకరణ

ఆదిలాబాద్, నవంబర్ 9

ఆదిలాబాద్‌లో శ్రీ నారాయణరెడ్డికి నాల్గవ అనుబంధానికి స్వయం ఉపాధిపథకంక్రింద ఆటోక్లేలాండ్‌లు ఒక దానిని రెవెన్యూ మంత్రి శ్రీ పి.నరసారెడ్డిబహూకరించారు ఈ లారీ మొత్తం ఒక లక్ష 44వేల రూపాయలు ఖర్చుచేస్తుంది. ఇందులో 10శాతాన్ని లారీస్వంతదారుడు భరించగా,మిగిలినశాతాన్ని పరిశ్రమశాఖ భరించింది. తక్కిన 81 శాతం ఆంధ్రప్రాంతవారు చ[illegible] ఇచ్చారు.

జర్మనీలో పరిశోధనకు పదిమంది ఆయుర్వేద వైద్యుల ఎంపిక

బొంబాయి, నవంబర్, 9 (పి.టి.ఐ)

జర్మన్ రెమెడీస్ రిసర్చ్‌కేంద్రంలో మూడేళ్ళపాటు ఆయుర్వేదాన్ని గురించి పరిశోధన జరపడానికి ఆరుమందితో పదిమంది భారతీయ ఆయుర్వేద వైద్యులను ఎంపికచేశారు. వారు పేర్లు ఇవి: అమేదోర్ (మహారాష్ట్ర) (రైల్వే డాక్టర్ లక్ష్మీకాంతమిశ్రా (యూపీ) శైలేంద్రనాథ్ (కర్ణాటక), పరిక్షిత్‌ప్రజాపతి (గుజరాత్), వర్మ నాథన్ (తమిళనాడు) శ్రీధరన్ (కేరళ) నీలేశవంద్రపాల్ (ఢిల్లీ) దేవీప్రసాద్‌షా (బెంగాల్) నారాయణదాస్ హింగల్ (మధ్యప్రదేశ్) శివశంకర్ కైన్ (వారణాసి) వీరు జనవరిలో జర్మనీ వెళతారు.

గుడివాడ హరిజన వాడలో విద్యార్థినుల సేవాశిబిరం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, నవంబర్ 9

గుడివాడలోని గుమ్మడిపేట హరిజనవాడలో, స్థానిక కె. బి. ఆర్. మహిళా కళాశాల "జాతీయ విద్యార్థినీసేవాసంఘం" వారు సంఘసేవా కార్యక్రమాల శిబిరాన్ని ఇటీవల నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీ ఏ. రామమోహనరావు సేవా కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. కళాశాలప్రిన్సిపాల్ శ్రీమతి విద్యా ఎస్. కాలం అధ్యక్షతన జరిగిన సేవా కార్యక్రమానికి కళాశాల రెక్టర్ శ్రీమతి విజయమాల మార్గదర్శకత్వం చేశారు.

మరికి సమీపంలో నిండిన నీటిలో నివసిస్తున్న కొంతమంది విద్యార్థినులు మందులు ఇచ్చారు. గ్రామస్థ సమస్యలపట్ల కాలేజ్ప్రిన్సిపాల్ డా. కె. సరోజిని డాక్టర్ పార్థప్రసాద్ ఉచితంగా రోగులను పరీక్షించారు. ఈశిబిరానికి గుడివాడ మున్సిపల్ ఆరోగ్య శాఖాధికారి కూడా హాజరయారు.

కరీంనగర్‌లో భద్రతామండలి సమీక్షా సమావేశం

కరీంనగర్, నవంబర్ 9

కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ సైన్సు కళాశాల ఆవరణలో జిల్లా భద్రతా మండలి సమీక్షా సమావేశం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కొండలరావు అధ్యక్షతన జిల్లా ఎస్.పి. ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఇటీవలజరిగిన రాష్ట్ర పార్లమెంటరీ పోలీసు వివిధ పనులపై చర్చలు జరిపారు. శ్రీ కొండలరావు వందన సమర్పణచేశారు. సభానంతరం రెండుగంటల్లో జరిగిన చిత్ర ప్రదర్శన జరిగింది.

ఆకాశవాణి

మంగళవారం 11-11-1975

శక 1897 కార్తిక 20

హైదరాబాద్ -ఎ

ప్రసారము - 1

ఉ॥ 6.00 వందేమాతరం 6.02 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6.10 భక్తిరంజని 6.40 సూర్యకుమారి 6.45 పాలం పనులు 6.55 హిందీ పాఠం 7.15 సంగీత శకలం 7.30 చిత్రసీమ 7.45 సంగీత సుధ 8.20 విజయవాడవరకు 9.10 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ॥ 11.45 ఉన్నతపాఠశాలలకు 12.05 ఎస్. ప్రభావతి గానం 12.20 హిందీ పాఠం 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 చిత్రసీమ 1.20 పాడి-పంట వాతావరణ సూచన 1.30 వనితా వాణి 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము - 3

సా॥ 5.30 ఎస్. ప్రభావతి : గానం 6.25 స్థానిక ప్రకటనలు 6.30 గ్రామ సీమలు 6.55 మాటా-మంతి 7.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.45 చిత్రసీమ 8.00 "వెంకటే నీదలు" నాటిక రచన: పి.వి. రమణ 8.30 మీరు కోరిన పాటలు 9.15 వార్తగోష్ఠి 9.45 సినిమా ట్యూన్లు 10.00 చిత్తూర్ జి.బ్రహ్మణ్యపిళ్ళై గానం 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

ప్రసారము - 1

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.40 తుళ్ళూరి అల్లాటేలోనాడ్ 9.00 జి. వి. శ్రీరాములు. సితార్ 9.30 ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ॥ 1.45 వాద్య సంగీత్ 2.00 పిల్లిగానే 2.20 పిల్లిగానే 2.30 స్త్రీల కార్యక్రమం (హిందీ) 3.02 ప్రసార సమాప్తి.

ప్రసారము - 3

రా॥ 8.05భారతీయ లోక సాహిత్యమే: కర్ణాట కథా - ఉడిశా లోక సాహిత్య మే: హిందీ ప్రసంగం 8.25 కాశ్మీరు సంగీత్ 8.35 సుగం సంగీత్ 9.00 జి. వి. శ్రీరాములు:సితార్ 9.30 నెరంగ్ 10.30 ప్రసార సమాప్తి.

యువవాణి

ఉ॥ 7.05 కర్ణాటక సంగీతం 7.50 రేడియో కళాశాల.చిత్రసీమ 8.30 బిరన్ కలామ్ పాక్ గజ్జేల

సా॥ 5.30 ఒరోడే జవాల్, పిల్లిగానే 6.10 హిందూస్థానీ సంగీతం 6.25 పాశ్చాత్య సంగీతం 7.05 రంగుల తెర, చిత్రసీమ.

విజయవాడ

ప్రసారము - 1

ఉ॥ 6.00 వందేమాతరం బుర్రదయం ప్రసార విశేషాలు 6.05భక్తిరంజని, దేశభక్తి గేయం 6.40 సూర్యకిమ్మాటాళి 6.45 పాలం పనులు 6.55 హిందీపాఠం 7.15 సంగీత శకలం (సినియర్లకు) 7.30 పిల్ల సంగీతం 7.45 సుబ్బలక్ష్మి సంగీతం 8.20 పి. పద్మావతి కేశవరావు; ఏయిలిన్ 9.10 ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 పి. పద్మావతి కేశవరావు వయోలిన్ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 పనిడీ పంటలు 1.20 లలిత సంగీతం 1.30 వనితావాణి 2.30 ప్రసార సమాప్తి

ప్రసారము - 3

సా॥ 5.30 హైదరాబాద్ వార్త 6.15 స్థానిక ప్రకటనలు 6.20 కబుర్లు 6.30 యువవాణి 7.00 మాట్లాడే తరలు. వాతావరణం 7.15 పంటసీమలు; గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.45 చిత్రతరంగిణి 7.55 చెణుకులు 8.00 నాటిక (హైదరాబాదు నుండి) 8.30 పాన్పా పాగిరా 8.35 వాద్య సంగీతం 9.45 లలిత సంగీతం 10.00 హరికథ 11.00 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

ప్రసారము - 1

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని 6.05 భక్తిరంజని 6.30 పుష్పాంజలి-వకి గేయాలు 6.40 సూర్యకిమ్మాటాళి 7.00 ప్రసార విశేషాలు 7.30వాద్యగోష్ఠి 7.45 ఆరాధన:హిందీ భక్తి గేయాలు.

ప్రసారము - 2

మ॥ 12.05 మధుమంజరి 12.40 కార్మికుల కార్యక్రమం 1.20 మనిషి వాతావరణ సూచన (1.2 ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము - 3

సా॥ 6.15 స్థానికప్రకటనలు, ప్రసార విశేషాలు, దరలు వాతావరణం, వాద్య సంగీతం 10.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

ప్రసారము - 1

ఉ॥ 6.00 వందేమాతరం 6.02 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6.40 సుభాషితాలు 7.30 చిత్రాంజలి 7.45 సంగీత మధురం 8.20 పి. ఎమ్. శారద: గానం.

ప్రసారము - 2

మ॥ 12.05 పి. ఎమ్. శారద: గానం 1.10 చిత్రజగత్తు.

ప్రసారము - 3

సా॥5.30పిల్లాడిపాండురంగరాజు:గానం 6.25 స్థానిక ప్రకటనలు 6.30 యువవాణి 6.50 రాయలసీమ దరలు. వాతావరణం 7.45 చిత్రసీమ 8.30 అభిరుచి శ్రోతలు కోరిన పాటలు (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

సంక్షేమ పథకాల అమలు ద్వారా ప్రధానికి మద్దతు

సికింద్రాబాద్‌లో నేడు వీధిలోని శ్రీ వెంకటేశ్వర ఎదుటగా దేవస్థానంలో చతుర్వేద పారాయణ యజ్ఞానికి ఇటీవల జస్టిస్ వి. మారపరావు ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం. (వెనుక నుండి కుడికి) దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ కె. పురుషోత్తమనాయుడు, న్యాయవాది శ్రీ అశ్వత్థ నారాయణరావు, జస్టిస్ వి. మారపరావు, ఆయకట్టు అభివృద్ధి సంస్థ డిప్యూటీ కార్యదర్శి శ్రీ వి. చంద్రమౌళి ప్రభృతులను ఈ చిత్రంలో చూడవచ్చు.

పొరోజనీ దేవికి సన్మానం

హైదరాబాద్, నవంబర్ 9

వట్టిగాలివృద్ధి సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి పరోజనీదేవి పుల్లారెడ్డిని ఇటీవల భారతీయ కల్చరల్ అకాడమీ సత్కరించింది. శ్రీమతి పుల్లారెడ్డి ఈ అకాడమీకి అధ్యక్షులుగా కూడా ఉన్నారు.

ఈసన్మాన కార్యక్రమంలో శ్రీయుతులు ఎస్. కె. విశ్వనాథ్, కె. వి. రమణారావు, వి.హెచ్. సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు. నవంబర్ నెలాఖరులోగా రవీంద్ర భారతిలో 'మెగిలిపాదలు' అనే సాంఘిక నాటకాన్ని ప్రదర్శించాలని అకాడమీ నిర్ణయించింది.

పంచాంగం

సోమవారం-నవంబరు 10

స్వస్తిశ్రీ చాంద్రమాన రాక్షసనామసంవత్సర కార్తీక శుక్ల సప్తమి ఉదయం గం. 11.08 నిమిషాల వరకు తదుపరి అష్టమి శ్రవణం రాత్రి గం. 10.07 నిమిషాల వరకు తర్వాత ధనిష్ఠ వర్జ్యం రాత్రి గం॥ 2.31 నిమిషాల నుండి గం. 4.17 వరకు.

ఉదయము ఏ కొత్త వ్యాపారము ప్రారంభమునకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకృతులకు నకూ గృహప్రవేశయందు హద్దులకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు ఏ కొత్త ప్రయత్నములు శుభముకావు. క్రీడారంగ సంబంధ విషయములు బహిరంగసభలకు శుభ ఫలితములనీయగలవు.

వ్యాపారరంగం:–వెండి బంగారములు, స్థాకులు పేర్లు యథాతథముగానుండును. నూనెలు, నూనెగింజల ధర హెచ్చును. వస్త్ర, జనపనార ధర తగ్గును.

నగరంలో నేడు

రాహింపురా అంబేద్కర్ మునిసిపల్ కమ్యూనిటీహాల్‌లో రాత్రి 8.30 గంటలకు జరిగే ఉర్దూ కవిసమ్మేళనానికి విద్యుత్ శాఖ మంత్రి శ్రీ రాజారాం ప్రారంభోత్సవం జరుపుతారు.

* * *

ఉదయం 8 గంటలకు యూత్యోపాధ్యాయుల ఎదురుగాఉన్న పరేదర్వాజా చారస్తా వద్ద మున్సిపల్‌కార్పొరేషన్ ఆధ్వర్యంలో సమగ్ర పారిశుద్ధ్య కార్యక్రమాలను విద్యుత్శాఖ మంత్రి శ్రీ జి. రాజారామ్ ప్రారంభోత్సవం చేస్తారు.

* * *

రాత్రి 9.30 గంటలకు రహింపురాలోని మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాలులో ముషాయిరా కార్యక్రమానికి కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రారంభోత్సవం చేస్తారు.

చేనేతమంత్రి శ్రీ కె. వి. కేశవులు అధ్యక్షత వహిస్తారు. డిప్యూటీ స్పీకర్ శ్రీ సయ్యద్ రహమాన్ అలీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తారు.

ఢాకాలో కర్ఫ్యూ

కలకత్తా, నవంబర్ 9 (యు.ఎన్.ఐ)

ఢాకాలోని 13 పోలీస్ స్టేషన్ల ప్రాంతాలలో నేడు మూడవ రోజున రాత్రి 11 గంటలనుండి తెల్లవారుజామున 5 గంటల వరకూ కర్ఫ్యూ విధించారు.

బంగ్లాదేశ్ అంతటా బహిరంగ సభలు ఊరేగింపులు, హర్తాళ్లపై నిషేధం ఇంకా అమలులోనే ఉన్నట్టు కూడా నేడు బంగ్లా రేడియో ప్రకటించింది.

నాల్గవ తరగతి సిబ్బందిగా రైల్వే స్వీపర్లు

న్యూఢిల్లీ, నవంబర్ 9 (యుఎన్ఐ)

రైల్వేలలోని ఊడ్చువని వారిని నాలుగవ తరగతి సిబ్బందిగా గుర్తించినట్టు పార్లమెంటులో సభా సంతులో రైల్వే శాఖ ఉపమంత్రి బాటాసింగ్ ప్రకటించారు. దీనివల్ల వారికి ప్రమోషన్ అవకాశాలు ఏర్పడ్డాయి.

సిరిసిల్లకు పోచంపాడు జలాలకై అభ్యర్థన

సిరిసిల్ల నవంబరు 9 (హి.స)

పోచంపాడు ప్రాజెక్టు జలాలు సిరిసిల్ల తాలూకాకు అందు బాటులోకి వచ్చేట్టు చేయాలని కరీంనగర్ నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. సత్యనారాయణరావు పంచాయతీరాజ్ రజతోత్సవాల సందర్భంగా రాష్ట్రజిల్లా బహిరంగ సభలో ప్రసంగిస్తూ రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

అంతకు ముందు వందలాది మంది రవాణాశాఖ మంత్రి శ్రీ కె. బొక్కారావుకుఊరేగింపుగా స్వాగతం చెప్పారు.

సభకు సిరిసిల్ల శాసన సభ్యుడు శ్రీ కె. నర్సింగరావు అధ్యక్షత వహించారు. వేములవాడ సమితి అధ్యక్షులు శ్రీ సి. హెచ్. భగవంతరావు స్వాగతం చెప్పారు

కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు పి. శ్రీనివాసరావు, వి. వెంకటరెడ్డి కూడా ప్రసంగించారు.

జిల్లాపరిషత్‌లు, సమితులకు విస్తృతాధికారాలకై శాసనం

గజపతినగరసభలోమంత్రిలక్ష్మణదాసుప్రకటన

విశాఖపట్టణం, నవంబర్ 9

పంచాయతీరాజ్ కొత్త శాసనంలోజిల్లా పరిషత్‌లు, సమితులు, గ్రామ పంచాయతీలకు అధిక అధికారులు ఇవ్వడం జరుగుతుందని మంత్రి శ్రీ లక్కరాపు లక్ష్మణదాసు పేర్కొన్నారు.

ఇటీవల గజపతినగరం సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఇంకా అంశాల ప్రకారం దేశంలో విప్లవాత్మకమైన మార్పులను గూర్చివస్తుందని అన్నారు. రజతోత్సవాల సందర్భంగ

నల్లగొండజిల్లాలో చిన్న రైతులకు 104 లక్షలు

వివిధ పథకాల క్రింద సబ్సిడీ రూపంలో అందజేసినట్టు కలెక్టర్ వెల్లడి

నల్గొండ, నవంబర్ 9

నల్లగొండ చిన్న, మధ్య తరగతి అభివృద్ధిసంస్థ పాలకమండలి సమావేశం జిల్లాకలెక్టర్ శ్రీ సి. పి. విలియమ్స్ అధ్యక్షతన ఇటీవల జరిగింది.

29లక్షల 59వేల రూపాయలవ్యయంతో 1292 కొత్తనూతుల త్రవ్వకం పథకాలకు, 36లక్షల 5వేల రూపాయల వ్యయంతో 2548పాత నూతుల మరమ్మత్తు పథకాలకు ఈసంస్థ సబ్సిడీరూపంలో సహాయం అందించినట్టు జిల్లాకలెక్టరు చెప్పారు. అలాగే 32లక్షల ఐదువేల వ్యయంతో 1359పంపు సెట్లు ఏర్పాటుకు, 1445పాడిపరిశ్రమాభివృద్ధి పథకాలకుకూడా సబ్సిడీ ఇచ్చినట్టు ఆయన చెప్పారు. ఈవిధంగా ఈసంస్థ ఇంతవరకు జిల్లాలో చిన్నరైతుల సహాయార్థం మొత్తం ఒకకోటి నాలుగు లక్షలు ఇచ్చుచేసినవి ఆయన చెప్పారు.

40511 మంది చిన్నరైతులకు, 27940 మంది మధ్యతరగతి రైతులకు సహాయం అందివ్వనున్నట్టు ఆయన వెల్లడించారు.

జిల్లాలో కొత్తపరిశ్రమాభివృద్ధి పథకాలక్రింద వ్యయపరిమితిని మొత్తాన్ని 2750రూపాయలనుండి 3100రూపాయలకు పెంచుతూ ఈసమావేశంలో ఒక తీర్మానం చేశారు.

జిల్లాలో ఏకువులకు మేలుకరం చికిత్స త్వరలో జరిగేలా చూసేందుకు 20 వేల రూపాయలతోఏకువుణాభివృద్ధికి సంబంధించిన మందులను కొనుగోలు చేయడానికి కూడా ఈసమావేశంలో నిర్ణయించారు.

ఈసమావేశంలో జిల్లాలోని వాణిజ్య బ్యాంకుల మరి తనఖాబ్యాంకుల ప్రతినిధులు, రిజర్వుబ్యాంకు ప్రతినిధి, వ్యవసాయాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కనకయ్య, కెనరాబ్యాంకు ప్రాంతీయ మేనేజర్ ప్రభు వాల్గొన్నారు. శ్రీ దామోదర రెడ్డి సంస్థ కార్యకలాపాల వివేదిక సమర్పించారు.

పేదల వ్యక్తిగత రుణవిముక్తి సహాయపథకం క్రింద పండ్ల వర్తకురాలు శ్రీమతి అమీనాబీకి నగర మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి నరేంద్రలాఠర్ యూనియన్ బ్యాంక్ పక్షాన రుణసహాయం అందచేస్తున్న దృశ్యం. బ్యాంకుద్వారా సహాయం పొందిన మహిళలను కుడివైపు చిత్రంలో చూడవచ్చు.

ఊరూరా పంచాయతీరాజ్ రజతోత్సవాలు

హైదరాబాద్, నవంబరు 9

ఈనెల 1వ రాష్ట్ర అవతరణ దినోత్సవంనాటినుండి రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ రజతోత్సవాలు జరుగుతున్నాయి.

పొన్నాల

నిడిగొండ తాలూకా పొన్నాలగ్రామంలో జరిగిన పంచాయతీరాజ్ ఉత్సవాలకు గ్రామసర్పంచ్ శ్రీ ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్‌నాయకులు శ్రీ అకాల శంకరయ్య వందనసమర్పణ చేశారు.

గోవిందుపేట

ఆర్మూర్ తాలూకా గోవిందుపేట గ్రామంలో పంచాయతీరాజ్ రజతోత్సవ సందర్భంగా గ్రామసభ జరిగింది పంచాయతీ కార్యదర్శి శ్రీ బి. దయానంద్. బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ హన్మాన్ శ్రీ గణపతిరావు శ్రీ కె.వి. నర్సింహారెడ్డి శ్రీ ఎం. వెంకటనర్సయ్య శ్రీ బి.శంకర్ శ్రీ ఎం. గంగారెడ్డి ఈ సభలో ప్రసంగించారు.

శ్రీ బి. దయానంద్ వందనసమర్పణ చేశారు.

లక్కెట్టిపేట

లక్కెట్టిపేటలో రాష్ట్రావతరణ, పంచాయతీరాజ్ రజతోత్సవాలు జరిగాయి.

ఈ ఉత్సవాలమొదటిరోజున పాఠశాల విద్యార్థులు జరిపిన ప్రభాతఫేరీ ఊరేగింపులో సమితి అధ్యక్షుడు శ్రీ యం.మురళీ మనోహరరావు కాసనసభ్యుడు శ్రీ కె.వి. కిషన్‌రావు గ్రామసర్పంచ్ శ్రీ నూనె కృష్ణయ్య తదితర విద్యార్థినీ విద్యార్థులు విద్యాలయాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిజనవాడలోవిద్యుదీకరించిన గ్రామీణ రేడియో ప్రసారకేంద్రానికి కాసనసభ్యుడు శ్రీ కె.వి. కిషన్‌రావు ప్రారంభోత్సవంచేశారు. పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ఎం. మురళీమోహనరావు ఇక్కడ నూతనంగా నిర్మించిన రోడ్డుకు ప్రారంభోత్సవంచేశారు.

సమితివ్యవసాయశాఖవారిఆధ్వర్యంలో వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటుచేశారు.

తాండూరు

తాండూరులో పంచాయతీరాజ్ రజతోత్సవాలకు కాసనసభ్యుడు శ్రీ యం. మాణిక్యరావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పార్వతప్పకోర్‌వార్ ఈ ఉత్సవాలకు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ కె. లాల్‌రెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. స్థానిక భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడు శ్రీ నరసింగరావు శ్రీ బాలకిష్టి శ్రీ దామోదరరావు ఈ సభలో ప్రసంగించారు. బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ ఎం.ఎ.బాసిత్ వందనసమర్పణ చేశారు.

చెంగోలు

కాండూరు తాలూకాలోని చెంగోలులో పంచాయతీరాజ్ ఉత్సవాల సందర్భంగా గ్రామసభ జరిగింది.

ఈ సభకు గ్రామ సర్పంచ్ శ్రీ రామచంద్రయ్య అధ్యక్షత వహించారు. కాసనసభ్యుడు శ్రీ ఎం. మాణిక్యరావు ముఖ్యఅతిథిగా విచ్చేసారు. శ్రీ రామచంద్రయ్య పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాల వివేదికను సమర్పించారు. సమితి అధ్యక్షుడు శ్రీ కె. లాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ పార్వతప్ప కోర్‌వార్ సి. ఎం. ఎస్. అధ్యక్షుడు. శ్రీ ఎస్. ప్రతాపరెడ్డి, శ్రీమతి మేరియమ్మ తదితరులు సభలో ప్రసంగించారు. శ్రీ జి. వల్లాడెడ్డి ప్రధాని ఆర్థిక కార్యక్రమాలపై ప్రసంగించారు. శ్రీ రామదాస్ వందన సమర్పణ చేశారు.

ఉట్నూరు

ఉట్నూరు పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ అత్రం లింగు పంచాయతీరాజ్ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభకు గ్రామసర్పంచ్ శ్రీ మహమ్మద్ కాజీద్దీన్ అహమ్మద్‌ఖాన్ అధ్యక్షత వహించారు. బ్లాక్‌డెవలప్‌మెంటు అధికారి శ్రీ కె. పి. రత్నం తదితరులు సభలో ప్రసంగించారు. లక్కారం, బజ్జాయిపేట లలో గ్రామసభలు ఏర్పాటుచేశారు.

మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్‌లో రాష్ట్ర అవతరణ పంచాయతీరాజ్ రజతోత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి అధ్యక్షత వహించారు. అధికార భాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ బాపూజీ గోపాలకృష్ణయ్య ఈసందర్భంగా ఇక్కడ "తెలుగు తల్లి" విగ్రహ విగ్రహానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్రఆబకారీ మంత్రి శ్రీ ఇబ్రాహిం అలీ అన్వారీ ఈ జిల్లాలోని పదిగ్రామాలలోని పందమందికి వేయి ఎకరాల పట్టాలను పంచిపెట్టారు. విధాన పరిషత్ సభ్యుడు శ్రీ నర్సిరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

ఈసందర్భంగాజరిగినకవిసమ్మేళనంలో శ్రీ జె. బాపురెడ్డి శ్రీ గడియారం రామకృష్ణశర్మ శ్రీ ముకురాల రామిరెడ్డి శ్రీ చల్లపురెడ్డి. శ్రీ బుచ్చిరెడ్డి మరో ఐదుగురు కవులు పాల్గొన్నారు. శ్రీ నేరెళ్ల వేణుమాధవ్ వ్యవస్థీకరణ (మిమిక్రి) చేశారు. పార్లమెంటు మాజీసభ్యుడు శ్రీ పి. హనుమంతరావు జిల్లామతి ప్రదానం చేశారు. కల్వకుర్తి సమితి అధ్యక్షుడు శ్రీ ఎల్. పాండురంగారెడ్డి వందన సమర్పణచేశారు.

నూయాత్‌నగర్

హయత్‌నగర్ సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షుడు శ్రీ బి. సుబర్సనరావు పంచాయతీరాజ్ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు. బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ బి.యస్. కృష్ణమూర్తి ప్రధాని ఆర్థిక కార్యక్రమాలను వివరించారు. జిల్లాకా పౌరసంబంధాలశాఖ అధికారి వందన సమర్పణచేశారు.

రామంతిపురం

రామాంతపురంలో పంచాయతీరాజ్ రజతోత్సవాల సందర్భంగా జరిగిన సమావేశంలో సమితి అధ్యక్షుడు శ్రీ బి. సుదర్శనరావు ప్రధాని ఆర్థిక కార్యక్రమాలను వివరిస్తూ వాటిని అమలు పరచడానికి అందరి సహాయం ఉండాలని విజ్ఞప్తి చేశారు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ మదన్‌మోహన్ పంచాయతీరాజ్ రజతోత్సవ కార్యక్రమాలను వివరించారు. ఇందిరానగర్ కాలనీ కార్యదర్శి శ్రీ గౌరయ్య కూడా సభలో ప్రసంగించారు.

నాచారం

నాచారం గ్రామపంచాయతీలో జరిగిన రజతోత్సవాలకు సమితి అధ్యక్షుడు శ్రీ బి. సుదర్శనరావు ప్రారంభోత్సవం చేశారు. ఉప్పల్ సెంట్రల్‌బ్యాంకుద్వారా మల్కేసరిపట్ల పరిహారం గ్రామాలకు చెందిన 500మంది పేదవారికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పదిలక్షల రూపాయల రుణాలు పంపిణీ చేశారు రాష్ట్ర రవాణాశాఖ మాజీమంత్రి శ్రీ కె. ప్రభాకర్‌రెడ్డి ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసారు.

కాసనసభ్యుడు శ్రీపతి సుమిత్రాదేవి, యువజన క్లబ్ కార్యదర్శి శ్రీ యాదయ్య ఈసభలో ప్రసంగించారు.

గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారి శ్రీ గోవర్ధన్ అతిథులకు స్వాగతం చెప్పారు.

ఆత్మకూర్

అనంతపూర్ జిల్లా ఆత్మకూరులో జిల్లా కలెక్టర్ శ్రీ కె.బుక్రవర్తి పంచాయతీరాజ్ ఉత్సవాలకు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. నరసిరెడ్డి ప్రాథమిక పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. పి. రంగారెడ్డి ప్రధాని ఆర్థిక కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ దాసగుడునాథం హరిజనులకు కొబ్బరిమొక్కలు పంపిణీ చేశారు.

తాటికొండ

పరిగిల్ జిల్లా పూణపురం పంచాయతీ సమితిలోని తాటికొండ గ్రామంలో 400 మందిగ్రామస్థులు శ్రమదానంచేసి దాదాపు 600 అడుగుల రోడ్డును నిర్మించారు. ఆ రోడ్డుపై ఒకవిద్యుత్ పంతెననుకూడా నిర్మించారు.

నెల్లూరు

చిన్నంపేట నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి నెల్లూరు జిల్లాపరిషత్ హాలులో పంచాయతీరాజ్ వివోత్సవాల సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో ప్రసంగిస్తూ ప్రజలు, ప్రభుత్వం కవులను గుర్తించి ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కవులు నేటి ప్రస్తుతఅవసరాలను గుర్తించి సమాజ సంక్షేమానికి ఉత్తమ కవితలను వ్రాయడంద్వారా తమ నేపథ్యాన్ని నిరూపించాలని ఆయన ఉద్బోధించారు.

గోవిందాపురం

పంచాయతీరాజ్ రజతోత్సవాల సందర్భంగా భోగాపురం సమితిలోని గోవిందాపురంవద్ద రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణ్‌దాస్ 20మందికి45 వేల రూపాయల రుణాలను పంపిణీచేశారు. వాటివాడకు చెందిన పదిమందికి గొర్రెల పెంపక కేంద్రాల సమితం రుణాలను మంజూరు చేశారు. ఏపీఎస్‌ఆర్‌టీసీ తనఖాబ్యాంకుశాఖద్వారా చిన్న నీటిపారుదల పథకానికి 80వేల రూపాయల రుణాలను మంజూరు చేశారు. ఐదువేల రూపాయల వ్యయంతో నిర్మించిన మహిళా మండలి భవనాలకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

17వేల రూపాయల ఖర్చుతో ఇక్కడ నిర్మించిన కుటుంబ నియంత్రణ కేంద్రానికి జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ సాగినీలా రామరాజు ప్రారంభోత్సవం చేశారు. రెండువేల రూపాయల ఖర్చుతో నిర్మించిన పేదల గృహోపయోగిత జయంతి కాలనీకి జిల్లా కలెక్టర్ శ్రీ కె. జయభారతరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

భోగాపురంజిల్లాపరిషత్ సమావేశంలో మంత్రిశ్రీలక్ష్మణ్‌దాస్ మాట్లాడుతూప్రధాని ఆర్థికకార్యక్రమాలనుప్రాముఖ్యతనువివరించారు. ముక్కాం గ్రామంలోని 25 చిన్న నీటివనరులకు అరవైవేలరూపాయలరుణాలను పంపిణీచేశారు. భోగాపురం సమితిలోని మోదవలస గ్రామంలో సైకిల్‌రిక్షాల సహకార సంఘానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సంఘంద్వారానిర్మాణాలకు పదహారు రిక్షాలనుపంపిణీచేశారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ జయభారతరెడ్డి జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ సాగినీలారామరాజు కాసనసభ్యుడు శ్రీ కొమ్మూరి అప్పలనాయుడు ప్రసంగించారు. భోగాపురం సమితి అధ్యక్షుడు శ్రీ కె.ఎ. స్వామి వందన సమర్పణ చేశారు.

బాన్సువాడ

బాన్సువాడ సమితిలోని 43 గ్రామపంచాయతీలలో పంచాయతీరాజ్ రజతోత్సవాలు భారీ ఎత్తున జరిగాయి. ప్రధాని ఆర్థిక కార్యక్రమాల ప్రచారానికి బహిరంగసభలు జరిగాయి. ఈ ఉత్సవాల సందర్భంగా 3,11,200 రూపాయల ఖర్చుతో గ్రామ పంచాయతీ భవననిర్మాణాలు, మురుగు కాలువలు, రోడ్లనిర్మాణం, మరమ్మత్తులు వంటి నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించాలని తీర్మానించారు. ఈ ఉత్సవాలసందర్భంగా నవంబరు 10, 11 తేదీలలో విద్యార్థులు, యువజనులు, బాలబాలికలు ర్యాలీలను నిర్వహించాలని, మహిళా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు.

బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ ఎం. సత్యనారాయణ గ్రామస్థాయిలో పంచాయతీరాజ్ రజతోత్సవాలు జరపడానికి విస్తరణాధికారులతో సంప్రదింపులను ఏర్పాటు చేశారు.

సిబ్బనరం

నిజామాబాద్‌లో పంచాయతీరాజ్, ఆంధ్రరాష్ట్ర అవతరణదినం ఉత్సవాల సందర్భంగా 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికను మస్తుగా ర్యాలీజరిగింది. ర్యాలీలో అధికారులు పురప్రముఖులు ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. తదనంతరం జరిగిన బహిరంగసభలో సమితి విస్తరణాధికారి శ్రీ టి.ఎ. నరసింహం. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రసంగించారు.

కశింకోట

కశింకోటలో ఆర్థిక ప్రణాళికకు మద్దతుగా జరిగిన ఊరేగింపు తరువాత జరిగిన బహిరంగసభలో సమితి విస్తరణాధికారి శ్రీ పి.సి. కామేశ్వరరావు ప్రసంగించారు.

సంప్రపుట్టు గ్రామంలో యూత్‌క్లబ్ సభ్యులు గ్రామంలో పరిశుభ్రతను పెంచడానికి శ్రమదానం చేశారు. యలమంచిలి తాలూకాలోని నక్కపల్లిలో 20 సూత్రాల కార్యక్రమానికి మద్దతుగా జరిగిన ఊరేగింపు తరువాత ఒకబహిరంగసభఏర్పాటు చేశారు. సమితి విస్తరణాధికారి శ్రీ వి. కామరాజు, డాక్టర్ ఆర్ రంగారావుప్రసంగించారు.

పురుషులకు అపనమ్మకం: పెండ్లికన్న ముందు లేక పెండ్లి తర్వాత మీకు సంభవించిన నరముల బలహీనత లేక అంటువ్యాధులను గమనించి శ్రీడా॥ దేశ్‌ముఖ్ ఎల్‌ఎంఎంఎస్‌ను సంప్రదించండిపూర్ణ రియాయితీ సంపదపొందండి. నరముల బలహీనతకు ఎలక్ట్రిక్ మిషనులతో చికిత్స చేయబడును. సమయం ఉదయం 9-00 నుండి 1-00 వరకు సాయంత్రం 4-00 నుండి 8-30 గంటల వరకు.

రూప్ క్లినిక్

దిల్‌షాద్‌టాకీస్ పక్కన మొదటిఅంతస్తు సుల్తాన్‌బజార్‌రోడ్, హైదరాబాదు-అం.ప్ర. గమనిక: ఆదివారంమాత్రమే చికిత్సచేయబడును.

భారతదేశంలో ఎక్కువగా కోరబడుచున్న మోటర్ స్టార్టర్

7.5 హెచ్.పి. వరకు గల మోటర్లకు ఎల్ & టి టైపు ఎంకె 1 డైరెక్ట్-ఆన్-లైన్ మోటర్ స్టార్టర్. 45 హెచ్.పి. వరకు మోటర్లకు ఇతర డైరెక్ట్-ఆన్-లైన్ స్టార్టర్లు గూడా లభ్యము కాగలవు.

తయారుదారులు: లార్సెన్ & టూబ్రో లిమిటెడ్

ఆథరైజ్డ్ స్టాకిస్టు:

యునైటెడ్ ఎగ్రో ఇంజనీరింగ్ (ప్రైవేట్) లిమిటెడ్

147, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. ఫోన్: 74301 & 74118

మీ డిపాజిట్లు కేవలం 84 నెలల్లో

రు 100 డిపాజిట్టు → 24 నెలల తర్వాత → రు 117 మరియు 30 పై → 36 నెలల తర్వాత → రు 130 మరియు [illegible] పై

రెండింతలకంటే అధికమవుతాయి

48 నెలల తర్వాత → రు 143 మరియు 15 పై → 60 నెలల తర్వాత → రు 156 మరియు [illegible] పై → 84 నెలల తర్వాత → రు 200 మరియు [illegible] పై

క్షేమనిధి

క్యాష్ సర్టిఫికేట్లు

కార్పొరేషన్ బ్యాంక్ క్షేమనిధి సర్టిఫికేట్ విధానం ఆకర్షణీయమైన వివిధోద్దేశరమైన డిపాజిట్ విధానమేగాక మీ డిపాజిట్లు అతి వేగంగా పెరుగుతాయి. మూడు విధాల ప్రయోజనాలు. సురక్షితమైనవి, లాభదాయకమైనవికూడ.

ఇవి సురక్షితమైనవి మీకు కావాలంటే గడువు తీరక మునుపే మీ డబ్బును తీసుకోవచ్చు.

ఎన్నుకోవడానికి వివిధ గడువులు గల వర్గాలు గలవు. గడువు తీరక మునుపే మీరు డబ్బును తీసేసుకోవచ్చు. ఋణాలు తీసుకోవడాని సౌలభ్యం గలదు. క్షేమనిధి క్యాష్ సర్టిఫికేట్లు రు 100 మరియు దాని గుణాంకములందు లభించగలవు.

ఇది పొదుపుకంటే ఒక్క అడుగు ముందంజ వేసిన విధానం. గడువు తీరిన తర్వాత ఒక మంచి మొత్తాన్ని మీకు తెచ్చిపెడుతుంది.

ఇది అందరికీ ప్రయోజనంగల విధానం వ్యక్తిగతంగా పొదుపు చేయదలచుకునేవారికి అప్రాప్త వయస్కులకు డిపాజిట్లు, ట్రస్టు పేరట పండ్లు పొదుపు చేయడం, ఉమ్మడిగా పొదుపుచేసే సింకింగ్ ఫండ్ బాలన్స్‌లు మున్నగువాటిని పొదుపు చేయడానికి అనువయమైనది. క్షేమనిధి క్యాష్ సర్టిఫికేట్లయందు పెట్టుబడిచేసి ఆత్యధిక లాభం పొందండి.

—స్నేహ సౌహార్దం సంప్రదాయంగా గల్గిన

ESTD. 1906

కార్పొరేషన్ బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: ఉడుపి. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: మంగుళూరు.

mas/CBL/38

హిందాలియమ్®

మీ గృహానికి మిరిమిట్లు గొలిపే శోభను చేకూర్చుతుంది.

హిందాలియమ్ అను ఈ ప్రత్యేకమైన లోహము హిందూస్థాన్ అల్యూమినియమ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారిచే తయారుచేయబడినది. ఇది గృహోపకరణములను తయారుచేసే అధ్రైజుడు ఉత్పాదనకులకు పరంపరా చేయబడుచున్నది. ఈ గృహోపకరణములపై హిందాలియమ్ ముద్ర, తయారుచేసేవారి బ్రాండు పేరు వుంటుంది. మీరు గృహోపకరణాలు కొనేటప్పుడు ఈ మార్కు వుందేమో దృఢ పరచుకొండి.

హిందాల్కో యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు మరియు అధ్రైజేషన్ లేకుండా వాడుట న్యాయ విరుద్ధము.

హిందాలియమ్ ఉపకరణాలు వంట చేసేటప్పుడు ఆనందాన్ని, భుజించేటప్పుడు సంతోషాన్ని ఎలుగ చేస్తాయి.

Sobhagya-HAC-75-1-TEL

ది నిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

NSF

టెండరు ప్రకటన

క్రింది తెల్పిన కొనుగోలు కేంద్రాలనుండి మెదక్‌జిల్లా, జహీరాబాదుతాలూకా మధునగర్‌లోగల ఫ్యాక్టరీస్థలంకు హార్వెస్టింగ్ సుగర్‌కేన్‌ను రవాణా చేయుటకు ప్రముఖులారీ ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్లనుండి సీలు వేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి.

మొత్తం హాలేజీ. రోజు హాలేజీ, దూరం వగైరాలు క్రింది తెల్పబడినవి.

కొనుగోలు కేంద్రం పేరు	లభించే సుగర్ కేన్ మధుమారు క్వాంటిటీ ఎం. టి. లలో	మధుమారు రోజు కోటా ఎం టి లలో	ఫ్యాక్టరీ నుండి దూరం కి.మీ
1. కోహీర్	14.027	140	84
2. మన్నాపూర్	7.727	80	18
	మొత్తం 21.754	మొత్తం 220	

టెండరు పూరి పరతులు, నిబంధనలను దరఖాస్తును పంపి దిగువ సంతకం చేసినవారి కార్యాలయం నుండి లేదా హైదరాబాదు- 500004, పత్తేమైదాన్ రోడ్డు, పక్కురోతవన్ వద్దగల కంపెనీ రిజిస్ట్రర్డ్ కార్యాలయంనుండి పనిచేయు ఏ రోజైనా రు 2/-లను ఒక్కొక్క దానికి చెల్లించి పొందవచ్చును.

టెండర్లు 1975 నవంబరు 20వ తేదీన ఉదయం 9-00 గంటల ఎదుట స్వీకరించబడును. మరియు అదేరోజున 10-00 గంటలకు దిగువ సంతకం చేసిన వారిచే మధునగర్‌లో తెరువబడును.

రెసిడెంట్ మేనేజర్
దివిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
యూనిట్ III మధునగర్
జహీరాబాదు తాలూకా, మెదక్‌జిల్లా
పి.సి. 502220

PRAVIN INDIA

ఫ్యూయల్ ఇంజక్షన్ పంపు మీ యొక్క ఇంజను హృదయం



దీనిని పూర్తిగా అసలైన మైకో ఫ్యూయల్ ఇంజక్షన్ కాంపోనెంట్స్‌తో సురక్షితముగా నుంచండి



MICO

LICENCE BOSCH

అనుమతింపబడిన విక్రేత:
శ్రీ దుర్గా డీసిల్ హౌస్
గోపాల్ రెడ్డి రోడ్, గవర్నర్‌పేట.
విజయవాడ 520 002 8

SISTA'S-MICO-321 S TEL

మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రికి సన్మానం

రాజమండ్రి, నవంబర్ 9 (పిటిఐ)

బహుగ్రంథకర్త, మహాకవి శ్రీమధునాపంతుల సత్యనారాయణ శాస్త్రికి నిన్న రాజమండ్రిలో సన్మానం జరిగింది.

రాష్ట్ర సాహిత్య అకాడెమీ అధ్యక్షుడు శ్రీ దేవరాజ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ శాస్త్రిగారి అముద్రిత రచనల ముద్రణ కార్యక్రమాన్ని ఈ సన్మాన సంఘం చేపట్టాలనీ, సాహిత్య అకాడెమీ పక్షాన ఆర్థికసహాయపడతామనీ శ్రీ దేవరాజ గోపాలరెడ్డి చెప్పారు.

శ్రీ దివాకర్ల వెంకటావధాని శ్రీ శాస్త్రిగారి పాండిత్యాన్ని ప్రశంసిస్తూ ఆంధ్ర రాజుల వైభవాన్ని ప్రస్తుతిస్తూ శ్రీ శాస్త్రిగారు రచించిన "ఆంధ్ర పురాణం" నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం శ్రీ శాస్త్రిగారి జీవితవిశేషాలను వివరించే "మధుకోశం" గ్రంథాన్ని ఆవిష్కరించారు.

కోటిఖర్చుతో బందరులో హరిజనాభివృద్ధి పథకాలు

మంత్రి అసిఫ్‌పాషా ప్రకటన

మచిలీపట్టణం, నవంబర్ 9 (పి.టి.ఐ)

మచిలీపట్టణంలోని హరిజన సహకార సంఘం పశ్చిమూర్చిలోగా ఒకకోటిరూపాయల ఖర్చుతో హరిజనాభివృద్ధి పథకాలు నిర్వహిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అసిఫ్‌పాషా ఆదివారం ఇక్కడ గత శుక్రవారంనాడు పంచాయతీరాజ్ రివోల్యూషన్ సందర్భంగా చెప్పారు.

ఈకార్యక్రమంకు బ్యాంకుల నుండి ఆర్థికసహాయం లభిస్తుందని ఆయన చెప్పారు.

వెనుకబడిన వర్గాల కార్పొరేషన్ ఈ సంవత్సరాంతంలోగా నిలకడిల ఖర్చులో వెనుకబడినవర్గాల అభివృద్ధి పథకాలను చేపట్టడానికి సిద్ధమౌతుందనీ ఆయన తెలియజేశారు.

దివిలాలూరామెప్పుల్లో జరిగిన సభలో విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రసంగిస్తూ పంచాయతీరాజ్ సంస్థల ఆశయం ప్రజల కనీసఅవసరాలు తీర్చడమేనని అన్నారు.

నాగార్జున సాగరులో 'దశావధానం'

విజయపురి, నవంబర్ 9

నాగార్జున సాగర్‌లో రాష్ట్ర ఎస్. జి. వోల్ సంఘం శాఖ వార్షికోత్సవం సందర్భంగా ఇటీవల శ్రీ బెల్లం కొండ సూర్య ప్రకాశరావు దశావధాన కార్యక్రమం జరిగింది. ఈ సభకు నాగార్జునసాగర్ డామ్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ డి. ఎల్. ఎన్. రాజు అధ్యక్షత వహించారు. ప్రముఖులుగా హైస్కూల్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. ఆంజనేయశాస్త్రులు, జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకులు శ్రీ బి. జయదేవ తదితరులు వ్యవహరించారు. సంఘం అధ్యక్షులు శ్రీ పి. ఎల్. ఎన్. మూర్తి సాయంత్రం జరిగిన సభకు అధ్యక్షత వహించారు. వివిధ పోటీల విజేతలకు స్థానిక డి. యస్. పి. శ్రీ పి. వెంకట నరసయ్య బహుమతులు పంచారు.

సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. జగన్నాథరావు వార్షికనివేదికను చదివారు. సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఇ. పి. సుబ్రహ్మణ్యం పంచిన సమర్పణతో సభ ముగిసింది.

ఆదిలాబాద్‌లో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు యత్నం

ఆదిలాబాద్, నవంబర్ 9

ఆదిలాబాద్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహస్థాపనకై అంబేద్కర్ స్మారక సంఘంవారు భారీఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను జరిపి 10 వేల 750 రూపాయలు సేకరించారు. ఇదిగాక మరో 8 వేలరూపాయల విరాళాలు సేకరించారు.

ఆదిలాబాద్ మునిసిపాలిటీ 11 వేల బదువందలు విరాళంఇచ్చింది.

ఈ ఉత్సవాలకు ఆదిలాబాద్ జిల్లాకలెక్టర్ శ్రీ కె.సి. మిశ్రా, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ ఎం. సి. మహాపాత్రా, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వరీద్ దండ్‌ఖన్నా, పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్. నరసింహమూర్తి, కలెక్టరు సి.పి శ్రీ ఎస్. ఏ. అన్సారీ తదితర అధికారులు హాజరయ్యారు. సంఘం కార్యదర్శి శ్రీ షిరాజ్ వందనసమర్పణ చేశారు.

నల్గొండ జిల్లాలో హరిజన సంక్షేమ పథకాలు

నల్గొండ, నవంబర్ 9

నల్లగొండజిల్లా షెడ్యూల్డుకులాల సేవా సహకారసంస్థ డైరెక్టర్ బోర్డు, జిల్లాకలెక్టరు శ్రీ పి. సి. విలియమ్స్ అధ్యక్షతన ఇటీవల సమావేశమైంది.

జిల్లాలో వెనుకబడిన తరగతుల ఆర్థిక స్థితిని పెంచగువరచే పథకాల క్రింద మొత్తం ఎనిమిదిలక్షల రూపాయలతో 260 మంది హరిజనులకు ప్రయోజనంచేకూర్చే పథకాలను సహకారసంస్థ అమలుపరిచిందని కలెక్టరు చెప్పారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. రంగారెడ్డి, ఎంఎల్.ఎ. శ్రీ రాజరత్నం, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కనకవల్లరావు, శ్రీ జంగయ్య, శ్రీ పి. గోపాల్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ సి. రామస్వామి వందనసమర్పణ చేశారు.

ఆదిలాబాద్‌లో "రసభారతి"

ఆదిలాబాద్, నవంబర్ 9

ఆదిలాబాద్‌లో "రసభారతి" పేరిట నూతన సాహితీ సంస్థను ఏర్పాటు చేశారు తిరుపతి యూనివర్శిటీకి చెందిన డాక్టర్ తుమ్మపూడి కోటేశ్వరరావు ఈ సంస్థకు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఆదిలాబాద్ డివిజనల్ అటవీశాఖాధికారి శ్రీ ఎ. వి. ఆర్. జి. కృష్ణమూర్తి శ్రీ కోటేశ్వరరావు గారిచేత కప్పారు. సంస్థ కార్యదర్శి శ్రీ వసంతరావు సభికులకు స్వాగతం పలికారు.

విశాఖపట్టణం జిల్లాలో అదనంగా 28 వేల ఎకరాల సాగు

విశాఖపట్టణం నవంబర్ 9 (పి.టి.ఐ)

వివిధ మధ్య తరహా, చిన్న తరహా నీటి పారుదల ప్రాజెక్టులద్వారా విశాఖపట్టణం జిల్లాలో అదనంగా 28 వేల ఎకరాలను సేద్యంలోకి తెస్తారని ప్రభుత్వం ప్రకటించింది.

మేడ్చెల్‌లో మహిళామండలి భవనప్రారంభోత్సవం

మేడ్చెల్, నవంబర్ 9

మేడ్చెల్‌లో నేల బషీరాబాద్ వద్ద మహిళామండలి భవనాలకు రాష్ట్రమహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా సంవత్సరోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక సహకార సంస్థల ద్వారా కల్పిస్తున్న ఆర్థిక సహాయాన్ని ప్రతి మహిళా మండలి ఉపయోగించుకోవాలని కోరారు.

మహిళా మండలి అధ్యక్షురాలు చౌకడిపోలను ఏర్పాటు చేసికొని మహిళలే వాటిని నిర్వహిస్తే దాగుంటుందని ఆమె సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యంగా మహిళా సంక్షేమ కార్యక్రమాల పట్ల సమితి అధ్యక్షులు శ్రీ కె. వీరారెడ్డి చూపుతున్న శ్రద్ధను మంత్రి అభినందించారు.

పూల్‌బాగ్‌లో రోడ్డు నిర్మాణం

కార్పొరేషన్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 9

చాంద్రాయణగుట్ట, పూల్‌బాగ్ వసీఉల్ సంఘ కార్యదర్శి శ్రీ జి. యాదయ్య ఇటీవల నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ శ్రీ నరేంద్ర లూథరును కలుసుకొని తమ ప్రాంతంలో సరియైన రోడ్డు సౌకర్యం లేకపోవటంవల్ల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నదని తెలియచేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల ఇక్కడి ఉన్న నల్లవాగు నిండిపోయి రాకపోకలకు అసౌకర్యంగా ఉన్నదని తెలియచేశారు. పురపాలక సంఘం అధికారులు తక్షణం రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

గగన్‌పహాడ్‌లో రజక సంఘం ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 9

గగన్‌పహాడ్‌లో ఇటీవల ఏర్పడిన రజకసంఘానికి ఈ 19ంది కార్యవర్గం ఎన్నికయింది.

అధ్యక్షుడు శ్రీ కందికొండ ఈరయ్య, కార్యదర్శులు శ్రీ వల్లూరు బాలరాజు, రావులపల్లి అయ్యయ్య, ముత్యాలపందిరి స్వామి, కార్యవర్గ సభ్యులు శ్రీ సర్వ శ్రీ కప్పె యం. భిక్షపతి, వల్లూరు వెంకయ్య, వల్లూరు సత్తయ్య, యం. రాములు, రావులపల్లికృష్ణ, వెంకటయ్య.

కడపజిల్లాలో వాణిజ్యపంటలు పూర్తిగా నష్టమైనట్టు ప్రకటన

రైతులకు సహాయానికై జిల్లా పరిషత్, సమితుల అధ్యక్షుల అభ్యర్థన

కడప, నవంబరు 9 (పి.టి.ఐ.)

కడపజిల్లాలో గత నెలరోజులుగా పడుతున్న అకాల భారీవర్షాల కారణంగా పెట్టిన పంటలు, వాణిజ్యపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని కడప జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి, కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కమలాపురం, పులివెందుల సమితుల అధ్యక్షులు నేరోక సంయుక్త ప్రకటనలో తెలిపుచేశారు.

పచ్చే పండల పత్తనాంటు పూర్తి నంతపంట కూడా మిగలదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారని వారు తెలియజేశారు.

ఈ పరిస్థితిని గమనించి రైతులనుండి పనిముట్లు, పరికరాలు వాటిదాలను పనులు చేయడంలో అసౌకర్యంకలుగకుండా చూడాలని వారు ముఖ్యమంత్రికి రెవెన్యూ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

30 వేల టన్నుల బసుమతి బియ్యం ఎగుమతికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 9 (యు.ఎస్.ఐ)

రాష్ట్రంనుండి బసుమతి బియ్యం ఎగుమతి ఈ సంవత్సరం 25 శాతం పెరుగుతుంది.

సింధుశాఖ దేశాలు, బ్రిటన్‌కు 15 వేల టన్నుల బసుమతి బియ్యాన్ని ఎగుమతి చేయడానికై ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ ఈ నెల మొదటి వారంలో కాంట్రాక్టులను ఖరారు చేసింది.

ఈ కాంట్రాక్టులవల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బసుమతి ఎగుమతి లక్ష్యమైన 23,500 టన్నులకన్న అధికంగానే ఎగుమతికి ఏర్పాటు జరిగాయి. ఈ సంవత్సరం బసుమతి బియ్యం ఎగుమతులు 30 వేల టన్నులకు మించి ఉంటుంది.

పశ్చిమాసియా దేశాలు దిగుమతి చేసుకొనే 2 కిలల దన్నుల బసుమతిబియ్యంలో 90 శాతం ఇదివరలో పాకిస్తాన్‌నుండి ఎగుమతి అయేవి. 1971-72లో ఇండియా నుండి బసుమతి బియ్యం ఎగుమతి 9,853 టన్నులు మాత్రమే.

పాకిస్తాన్‌తో పోటీకి బ్యాట్మింటన్‌జట్టు ఎంపిక

కార్యక్రమం 14న ప్రారంభం

బెంగుళూరు, నవంబర్ 9 (యు.ఎస్.ఐ)

పాకిస్తాన్ భారత జట్లమధ్య జరగబోయే బ్యాడ్మింటన్ పోటీలకు భారత జట్టు క్రీడాకారులను ఎంపిక చేసేందుకై ఈ నెల 14వతేదీ నుండి మూడు రోజుల పాటు ఇక్కడి తుపి ఎంపిక పోటీలు జరుపుతామని కర్ణాటక బ్యాడ్మింటన్ సంఘం ప్రకటించినది.

ప్రకాష్ పాడుకోన్, ఆనంద్ పార్టియా, దేవేందర్, ఆహూజా, ఇక్బాల్ మెయిరిక్రీ, సురేష్‌గోయల్, పార్థసారథులను ఎంపిక చేయవచ్చునని తెలిపారు.

హనుమాన్ జంక్షన్ వద్ద పేపరుమిల్లు ప్రారంభోత్సవం

విజయవాడ, నవంబర్ 9 (యు.ఎస్.ఐ)

రాష్ట్రంలో కొంగ్రొత్త పరిశ్రమలను ప్రారంభించడానికి కోస్తా జిల్లాలలోని పెద్ద రైతులు తమ దన్నిస్తు పెట్టబడిగా పెట్టాలని రాష్ట్ర హోం, భవనాలశాఖ మంత్రి శ్రీ సి. హెచ్. వెంకటరావు నేడు సూచించారు.

ఇక్కడకు 40 కిలో మీటర్ల దూరంలో గల హనుమాన్ జంక్షన్‌వద్ద అయిన నేడు కృష్ణాకాగితపుపరిశ్రమప్రారంభోత్సవం చేశారు.

కేంద్ర సబ్సిడీ సహకారాలను కోస్తాజిల్లాలకు పంచాలనేదుక పోవడంవల్ల అయిన విచారం వ్యక్తపరిచారు.

నారాయణఖేడ్‌లో సూపర్‌బజార్

నారాయణఖేడ్, నవంబర్ 9

నారాయణఖేడ్‌లో సహకార ప్రాతిపదికపై సూపర్‌బజార్‌ను నెలకొల్పడానికి సంకల్పించారు. ఈసూపర్‌బజార్ రిజిస్ట్రేషన్ అయింది. ఆరువందల మంది సభ్యులుగా చేర్చుకున్నారు.

గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో పోలీసుల పుంజం

ఆదిలాబాద్, నవంబర్ 9

ఆదిలాబాద్‌జిల్లా 'మావల' గ్రామంలో పోలీసు శాఖ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి జరిగిన ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. సి. మిశ్రా ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పోలీసువారు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంవల్ల హర్షం ప్రకటించారు. వీనివల్ల సామాజిక అసమానతలు పోయి గ్రామ సమస్యలు పరిష్కృత మౌతాయని ఆయన అన్నారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జి.నరసింహారెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ మసూద్ మహమ్మద్ రషీద్ ఈ సభకు హాజరైనారు. పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్. ఎన్. మూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు. సమితి అధ్యక్షుడు శ్రీ సి.రామచంద్రారెడ్డి వందన సమర్పణ చేశారు.

షెస్లింజర్ తొలగింపుపై చైనాలో అసంతృప్తి

పెకింగ్, నవంబరు 9 (యు.ఎస్.ఐ)

అమెరికా రక్షణ మంత్రి షెస్లింజర్‌ను పదవి నుండి తొలగిస్తూ పోర్డు తీసుకున్న చర్యపట్ల చైనా పరోక్షంగా అసంతృప్తి ప్రకటించింది. పోర్డు చర్యను గురించి అమెరికా పత్రికలలో వచ్చిన వార్తలను ఆధారంచేసుకొని "అమెరికాలో నిక్సంటి మార్పులవల్ల ఇంటా బయటా తీవ్రపరిణామాలు" అనే శీర్షికలో ఈ వివరాలను సిన్హువా వార్తా సంస్థ ప్రసారం చేసింది. ఇందులో సిన్హువా, సెనేటర్ జాక్సన్ వ్యాఖ్యానాన్ని ఉదహరించింది. షెస్లింజర్ తొలగింపు జాతికి నష్టమేనని జాక్సన్ వ్యాఖ్యానించారు.

సిన్హువా వార్తా సంస్థ ప్రసారం చేసిన వివరాలను "పీపుల్స్ డెయిలీ", "గాంగ్ మింగ్ పత్రికలు కూడా ప్రచురించాయి. సిన్హుందిని మార్చుతూ పోర్డు దైకొన్న నిర్ణయం రష్యాట "వాస్తవ విజయంగా" కానవస్తున్నదని ఈ పత్రికలు వ్యాఖ్యానించాయి. పోర్డు చర్యపట్ల రష్యా హర్షం వ్యక్తం చేసిందని కూడా ఈ పత్రికలు పేర్కొన్నాయి. పోర్డు వ్యతిరేకులలో షెస్లింగర్ శక్తి వంతుడని కూడా ఈ పత్రికలు వ్యాఖ్యానించాయి.

రష్యాలో సామరస్యమనే పద్ధతిలను షెస్లింజర్ అహంతి అయిపోయాడని "న్యూచైనా" పత్రిక వ్యాఖ్యానించింది.

ఇటీవల చైనాకు రష్యా చేసిన హెచ్చరిక "వనికి మాలిన"దని ఈ పత్రిక విమర్శించింది.

కిసింజర్ రూపకల్పన చేసిన అమెరికా రష్యా సామరస్యసిద్ధాంతానికి షెస్లింజర్ బద్ధ వ్యతిరేకియని డెయిలీ టెలిగ్రాఫ్ వ్యాఖ్యానించింది. ఈసిద్ధాంతాన్ని షెస్లింజర్ తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారని ఆ పత్రిక పేర్కొన్నది. అమెరికాలో సంభవించిన ఈ పరిణామాలను రష్యా తనకు అనుకూలమైన మార్పుగానే భావించవచ్చని వాషింగ్టన్ పోస్టు చేసిన వ్యాఖ్యానాన్ని "న్యూచైనా" పత్రిక ఉదహరించింది.

గంజాయి తోటలపై అధికారుల దాడి

కొల్లాపూర్, నవంబరు 9

మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపురం అడవులలో అక్రమంగా పెంచుతున్న గంజాయి తోటలపై ఇటీవల ఎక్సైజు అధికారులు దాడులు జరిపి యాభైవేల రూపాయల విలువగల గంజాయి మొక్కలను నరికివేశారు. స్థానిక పోలీసులు, నీటిపారుదల శాఖ సహాయంతో కొల్లాపురంచెక్కుంగ్రామాల ఎక్సైజు అధికారులు శ్రీ సయ్యద్ ముక్తార్ అలీ, శ్రీ బాలకృష్ణయ్య ఈ దాడులు జరిపారు.

స్థానిక అటవీశాఖ, రాష్ట్ర ఎక్సైజు విభాగంకు తెలిసిన సమాచారంపై ఈ దాడులు జరిపారు. ఇక్కడ నిరంతరం పనుతున్న భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా అధికారులు ఈ అడవులలో ఇరవైఐదుమైళ్ళ దాడులు జరిపారు. పోలీసులు కేసును నమోదు చేసుకొని నేరస్థులకై దర్యాప్తు జరుపుతున్నారు.

ఆదర్శ వివాహాలు

హైదరాబాద్, నవంబర్ 9

భారత భారీ విద్యుత్పరికరాల సంస్థ పారిశ్రామికవాడలో "సంఘమిత్ర" సాహితీ సంస్థ ఆధ్వర్యాన ఇటీవల రెండు వర్ణాంతర వివాహాలు జరిగాయి. ఈ వివాహవేడికకు న్యాయమూర్తి శ్రీ బి.పి. జీవన్ రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ యస్.వి. రంగారావు వివాహనిధిని జరిపించారు. శ్రీ దాశరథిరంగాచార్య, శ్రీ నెలూరు కేశవస్వామి ముఖ్య అతిథులుగా హాజరయారు. ఆదర్శ వివాహం చేసికొన్న అంజయ్య-వీరయ్య, రాజశ్రీ-భోగేశ్వరరావు దంపతులను పురప్రముఖులు ఆశీర్వదించి శుభాకాంక్షలు అందచేశారు. కార్యదర్శి శ్రీ దత్తాత్రిబాబూరావు వందన సమర్పణతో ఈ వివాహ కార్యక్రమాలు ముగిసాయి.

రాజస్థాన్‌లో 8031 కోట్ల విలువచేసే ఖనిజాలు

జైపూర్, నవంబర్ 9 (యు.ఎస్.ఐ)

రాజస్థాన్‌లో 8031 కోట్ల రూపాయల విలువ చేసే రాగి, తుత్తునాగం, సీసం, గంధకం, పొస్పేట్, సున్నపురాయి నిల్వలు లభించగలవని భారత భూతత్వ పరిశోధన సంస్థ తెలియ చేసింది.

రాజస్థాన్‌లో ఖనిజాలు లభించే 342267 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో 67280 చదరపు కిలో మీటర్ల ప్రాంతం పటాలను ఈ సంస్థ సిద్ధం చేసింది.

ఖనిజనిక్షేపాలు ఏయేస్థలాలలోఉన్నాయో కనుగొనడమే గాక భూగర్భ జలాల అన్వేషణలో కూడా రాజస్థాన్ ప్రభుత్వానికి ఈ సంస్థతోడ్పడింది. ఇంతవరకు భూగర్భ జలాల గురించి 208250 చదరపు కిలో మీటర్ల ప్రాంతాన్ని సర్వే చేశారు.

హిందుస్తాన్ కాపర్స్ కోసం క్షేత్రప్రాంతంలో హిందుస్తాన్ జింక్ కొరకు రాజ్ ఫూల్ ప్రాంతంలో సైరైట్స్ పాస్ఫేట్స్, కెమికల్స్ కొరకు సలాంబి పూరా ప్రాంతంలో ఈసంస్థ సర్వే జరుపుతున్నది.

రహత్
రోజూ ఉ 11-00 గం.
భువనసుందరికథ
కా. ఎస్. టి. రామారావు, కృష్ణమూర్తి, వాణిశ్రీ, సత్యనారాయణ.

సాగర్
10, 11, 12, 13 తేదీలలో
ఉదయం 11-00 గం.
శ్రీవారు మావారు
కృష్ణ, వాణిశ్రీ, అంజలి, కృష్ణంరాజు, పద్మనాభం.

ప్రభాత్
నేటి నుండి
రోజూ ఉదయం 11-30 గంటలకు
"బుల్లెమ్మ బుల్లోడు"
ఎన్టీ, విజయనిర్మల విజయలలిత

వెంకటేశ్వర
మూవింగ్ షో
10, 11 12,13 తేదీలలో
ఉదయం 11-30 గంటలకు
రాజవంశం
(సరికొత్త కాపీ)
పద్మశ్రీ ఎన్. టి. రామారావు, రాజనులో ఎస్. గుమ్మడి, పద్మనాభం, కన్నాంబ

సంగం
(ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్)
10, 11, 12, మరియు 13తేదీలలో
రోజూ ఉ॥ 11-15 గంటలకు
ఉండమ్మా బొట్టుపెడతా
కా. కృష్ణ, జమున, నాగభూషణం.

శాంతి
రోజూ ఉదయం 11.30 గం.
నీడలేని ఆడది
(కలర్)
కా. ప్రభ, నరసింహరాజు.
తడుపరిమార్పు: అనగనగా ఒక తండ్రి

30వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30
సమతా ఆర్ట్స్
జేబుదొంగ
నిర్మాతలు: వి. ఆర్. యాచేంద్ర, కె. చటర్జీ
దర్శకత్వం: వి. మధుసూదనరావు
లక్ష్మీ పిక్చర్స్ రిలీజ్

సంగం
ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్
భవాని, భారత్
కాకీ పేట, మహబూబ్‌నగర్
శ్రీబాలాజీ
సిద్ధిపేట
కాకతీయ పిక్చర్స్ రిలీజ్

శ్రీనివాస 35MM
మూవింగ్ షో
పురజనుల కోరికపై పొడిగింపబడినది
10, 11, 12, 13 తేదీలలో
ఉదయం 11-45 గంటలకు
ఆత్మబలం
ఎ. నాగేశ్వరరావు, టి. సరోజాదేవి, జగ్గయ్య, కన్నాంబ, రేలంగి, గిరిజ.

10వ సంయుక్త వారం
తప్పక చూడండి!
రాజులకిష్టయ్య
దీపక్ హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 3-00, 6-00, 9-30
దుర్గాకాళామందిర్ - వరంగల్
సత్యరాజ్ మహబూబ్‌నగర్
సత్యరాజ్ కరీంనగర్
పిక్చర్ ప్యాలసీ నిజామాబాద్
వినోద్ - (లేక్స్) ఖమ్మం

అజంతా సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3-00, 6-00, 9-30
దుర్గాకాళామందిర్ - వరంగల్
సత్యరాజ్ మహబూబ్‌నగర్
సత్యరాజ్ కరీంనగర్
పిక్చర్ ప్యాలసీ నిజామాబాద్
వినోద్ - (లేక్స్) ఖమ్మం

శాంతి
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
ఎం. ఆర్. టాకీస్ మానుకోట
మానూరాజ్ టాకీస్ మహబూబ్‌నగర్

18వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు:
2-30, 6-15, 9-30
దేవుడే దిగివస్తే
బసంత్ సెలెక్ట్ రామా
హైదరాబాద్ వరంగల్
వెంకటేశ్వరవిశ్వరూపాస్
సంగారెడ్డి

33వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30
మల్లెపందిరి
సంయుక్త - 70 ఎం ఎం
ఎయిర్ కండిషన్, హైదరాబాద్
అలంకార్ - సికింద్రాబాద్
కాకతీయ - వరంగల్
భాస్కర్ నల్గొండ
శ్రీనివాస మిర్యాలగూడ

నేడు 81వ రోజు
(సరికొత్త కాపీ)
నటీనటులు, పద్మశ్రీ ఎన్. టి. రామారావు, కాంతారావు, దేవిక, సావిత్రి, వాణిశ్రీ, రాజనాల
శ్రీనివాస - ఆదోని
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గంటలకు
తమిళ నాడు టాకీస్ కర్నూలు
అమ్మాజీ పిక్చర్స్ రిలీజ్

నేడు 179వ రోజు
జీవనజ్యోతి
విజయలక్ష్మి - అమీర్ పేట
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
జనతాపిక్చర్స్ రిలీజ్

నేడే అడ్వాన్సుబుకింగ్ ప్రారంభం!
లత: ఉ. 11 నుండి 1 గంట నా. 4 నుండి 6 గంటలు
స్కైలైన్, అల్కా, ప్లాజా, లతా చోట్ల
14-11-75 శుక్రవారంరోజు నాల్గు విడుదల
"సేవక్"గా మారకపోవడం, "సేవక్"గా నిలకడగా నిలుచుకున్నది.
కారణమేమిచ్చారులియా వారి
సేవక్
(డబ్బింగ్)
సమర్పణ: ఎన్. ఎమ్. అప్పాసి
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
మనోజ్ కుమార్, శశికలా, ఓం ప్రకాష్, సంజీవ్, నాజ్, రాజేష్ ఖన్నా, జగదీష్ రాజ్
లత స్కైలైన్ అల్కా ప్లాజా
14వ తేదీ శుక్రవారం నుండి 16వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు:
మ. 12-30, 3-30, 6-30, 9-30

నదీజలాల వివాదం త్వరలో పరిష్కారం

ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణం త్వరలో పూర్తి చేస్తానని జగజీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ నవంబర్ 9 (యు.ఎన్.ఐ)

వచ్చే ఆరు, ఏడు నెలల్లోగా ప్రధానమైన అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాలన్నీ పరిష్కృతం అవుతాయని నిర్మాణంలో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను చేబడతారని కేంద్ర ఆహార ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ తెలిపారు.

స్థానిక పత్రిక యువ భారత్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నదీ జలాల వివాదాలను పూర్తిగా పరిష్కరించే పరకు కొంత కాలం పట్టవచ్చని బదా ఈ వివాదాలన్నీ స్థూలంగా అంగీకారాన్ని సాధించుతున్నందున ప్రధాన ప్రాజెక్టులను త్వరితంగా పూర్తి చేయడానికి కృషి జరుగుతుందని, రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ సందర్భంగా అధిక ఆసక్తిని చూపుతున్నారని శ్రీ జగజీవన్‌రామ్ తెలిపారు.

కేంద్ర ఆహార ఇరిగేషన్ మంత్రి కదనాన్ని అనుసరించి పద్నాలుగు నదీలోయ, ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రపంచ బ్యాంకు సహాయంతో ముడివడి ఉన్నది. నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద త్రవ్వే కాలువలకు సంబంధించిన కొత్త విధానాన్ని అనుసరించి నేర్పువు నీరు అవసరం ఉన్నే టాముల అభివృద్ధికి ప్రాధాన్యాన్ని ఇస్తున్నారు. ప్రధాన కాలువలను వంట కాలువలను ఆ దృష్టిలో త్రవ్వుతారు.

పరదల నిరోధాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ జగజీవన్‌రామ్ పరదల నిరోధక జాతీయ కమిషన్ ఈ సమస్యను కూలంకషంగా పరిశీలించి నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలను చేయగలదని ఈ కమిషన్‌లో నిపుణులైన ఇంజనీర్లకు ప్రాతినిధ్యం ఇస్తారని తెలిపారు.

పరదల భీతభ్రాంతిని సృష్టించే నదులన్నీ దాదాపు హిమాలయాల నుండి వచ్చేవేనని, కోసిగండరి వంటి నదులు నేపాలీ నుండి భారత దేశంలో ప్రవేశిస్తాయి కావున వీనిని అదుపు చేయడానికి నేపాల్ ప్రభుత్వంతో సంప్రతించి పథకాలను చేయవలసి ఉంటుందని ఉభయ దేశాలకు పరస్పరం ప్రయోజనకరమైన రీతిలో పథకాలను సిద్ధంచేయాలని శ్రీ జగజీవన్ రామ్ వివరించారు.

ఈ సంవత్సరం ఖరీఫ్ రబ్బీ పంటలు బాగానే ఉంటాయని అత్యయిక నిల్వల కోసమే విదేశాల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేశామని కానుకగా పుచ్చుకోలేదని కేంద్ర ఆహార ఇరిగేషన్ మంత్రి తెలిపారు.

నగరంలో రెడీమేడ్ వస్త్రాల తయారీ శిక్షణ కేంద్రం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్ 9

అమీర్‌పేటలోని స్టేట్ హోమ్‌లో రెడీమేడ్ దుస్తుల ఉత్పత్తిలో శిక్షణ ఇచ్చే కేంద్రానికి ఇటీవల రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మంత్రి శ్రీ ఎం. లక్ష్మీదేవి శంకుస్థాపన చేశారు. 50 వేల రూపాయలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి ప్రసంగిస్తూ ఈ కేంద్రంలో ఇచ్చే శిక్షణ సౌకర్యాలను దీనిలో పనిచేసే వారు పూర్తిగా వినియోగించుకోవాలని సలహా ఇచ్చారు.

శాసనపక్ష్యురాలు శ్రీమతి శాంతాబాయి శ్రీమతి వహాబుద్దిన్, శ్రీమతి కస్తూరీబాయి ప్రసంగించారు. లాయిత స్టేట్ హోం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి కమలాదేవి నివేదికను చదివారు. ఈకార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ డైరెక్టర్ ఎ. వనజాక్షి హాజరయినారు.

సాధన ఆశ్రమంలో ధ్యాన కార్యక్రమం

హైదరాబాద్, నవంబర్ 9

బేగంబజారులోని సాధన ఆశ్రమంలో ఈనెల 10 నుండి 13వరకు పరమహంస పూజ్య శ్రీ నిర్మల్ కుమార్ జీ మహరాజ్ విశ్వజయంతి ఆధ్వర్యంలో ధ్యాన సాధన శిబిరం జరుగుతుంది. ఉదయం 8 నుండి 8 వరకు ఈ ధ్యాన సాధన కార్యక్రమం జరుగుతుంది.

తర్వాత ఈ నెల 14 నుండి 16 వరకు నెహ్రూ జూలాజికల్ పార్కు గెస్టుహౌస్ నంబరు 1, 2లలో ఉదయం 9 నుండి సాయంత్రము 6 వరకు భక్తి గీతాలు, ధ్యానం, ఉపన్యాసాలు జరుగుతాయి.

ప్రధానికి ఎం.జి.ఆర్ అభినందన

మదరాసు, నవంబర్ 9 (పి.టి.ఐ)

ఎన్నికల కేసులో విజయం సాధించిన ప్రధాని శ్రీమతి ఇందిరను అన్నాడి ఎం. కె. ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. జి. రామచంద్రన్ అభినందించారు.

సుప్రీంకోర్టుతీర్పు ప్రజల ఆశయాలు అభిప్రాయాలకు అనుకూలంగా ఉన్నదని ఆయన మద్రాస్‌నుండి ప్రధానికి పంపిన ఒక టెలిగ్రాంలో అభివర్ణించారు.

* * *

పాకిస్తాన్‌లో జెట్ విమానాల తయారీ వార ఖండన

ఇస్లామాబాద్, నవంబర్ 9 (రాయిటర్)

పాకిస్తాన్ అనేక లక్షల డాలర్ల వ్యయంతో మిరాజ్ జెట్ ఫైటర్ విమానాలను నిర్మిస్తున్నారని ఇటీవల భారత పత్రికలు ప్రకటించిన వార్తను ఖండిస్తూ పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల కార్యాలయం ఒక ప్రకటన చేసింది. ఈ వార్త పూర్తిగా నిరాధారమేనని అధికార ప్రకటనవల్ల తెలిసింది.

18న గవర్నర్ కడప సందర్శన

కడప, నవంబర్ 9 (పి.టి.ఐ)

రాష్ట్రగవర్నర్ శ్రీ ఎస్ ఓబులరెడ్డి ఈనెల 18నుండి 20వరకు కడప జిల్లాలో పర్యటిస్తారు.

ఈసమయంలో ఆయన పేదలకు 15 వేల ఇళ్ళస్థలాలపట్టాలు, వెయ్యిమందికి భూములపట్టాలు పంచిపెడతారు.

కడపజిల్లా పరిషత్ కార్యాలయం సమీపంలో ఎన్.సి.సి. తదితర కార్యకర్తలు పేదలకై నిర్మించబోయే 30 పూరిళ్లకు ఆయన ప్రారంభోత్సవం చేస్తారు.

పెట్టుబడిదారీ దేశాల్లో సంక్షోభం

రఘునాథరెడ్డి వివరణ

హైదరాబాద్, నవంబర్ 9 (యు.ఎన్.ఐ)

ప్రపంచంలోని పెట్టుబడిదారీ దేశాలు ఇప్పుడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయనీ, ఆ సంక్షోభాన్ని వర్ధమాన దేశాలకు బదిలీ చేస్తున్నాయనీ కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి నేడిక్కడ పాలిస్టు వ్యతిరేక మహాసభల రెండవదినం సభల్లోచెప్పారు.

ఇండియా ఆర్థిక వ్యవస్థలో వ్యవస్థాపరమైన మార్పుతీసుకువచ్చి ఇండియాలో ప్రజాస్వామ్యానికి పాలిస్టు శక్తుల నుండి భయం తప్పదని ఆయన అన్నారు.

ప్రభుత్వరంగంలో ఉత్పత్తులు ఈసంవత్సరం 50శాతం పెరుగగా ప్రైవేటు రంగంలో ఉత్పత్తులు తగ్గిపోయాయని ఆయన అన్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీశతపథి ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు నిర్మించిన ప్రారంభోత్సవ సందర్భంగా జ్యోతి వెలిగిస్తున్న దృశ్యం. సదస్సు అధ్యక్షులు శ్రీమతి పల్లవికానా చిత్రంలో ఉన్నారు.

పుత్ర సంతానానికై నరబలి

అంబికాపూర్, నవంబర్ 9 (యు.ఎన్.ఐ)

పుత్ర సంతానం కోసమై ఒక గిరిజన యువకుని మధ్య ప్రదేశ్‌లోని సన్కేలీ గ్రామంలో దారుణంగామగ్గురు వ్యక్తులు బలి ఇచ్చిన కేసును సంబంధించిన పూర్తి వివరాలను సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి.కె. దాస్ ఈ క్రిందివిధంగా వెల్లడించారు

1975 అక్టోబర్ 19 దేవీ నవరాత్రుల చివరిరోజది. సన్కేలీ గ్రామంలో వంద యకరాల భూస్వామి శివరాం కువార్ అతనికి ఇద్దరు భార్యలైతే ఉన్నారు. కానీ ఒక్కడే కుమారె. తనకు పుత్రసంతానంకావాలని కువార్ తహ తహ. ఎలా?

అప్పుడే చరన్‌దాస్ పంకా అతనికి నరబలిని గురించి ఉపదేశించాడు. పంకా ఉద్యోగంఫారెస్టుగార్డు. అయినా క్షుద్ర శక్తుల ఉపాసన అతని మరో ఉద్యోగం. కుమార్ ఇంటిలో అతను తరచు దేవీపూజ చేసేవాడు. పుత్రసంతానం రావాలంటే ఒక నవయువకుణ్ణి దేవతకు బలిఇవ్వాలని పంకా నూరి పోశాడు. అలా చేస్తే కువార్‌కు నుబరోగాలు పోవడమేకాక వందంటి మగబిడ్డలుగుతాడని గట్టిగా చెప్పాడు.

ఇద్దరూ కలిసి నౌకరు కరన్ దేవును తొలుత ఆ పనికి వినియోగించుకోవాలనుకున్నారు. అయితే కరన్ ఆ విషయాన్ని పసిగట్టి తారెత్తిపోయి పరొకరిని వెదుకుదామనే ప్రాదేయ పడటంతో ముగ్గురూ ఒకటై అన్వేషణ ప్రారంభించారు. ఆముగ్గురి అన్వేషణలో ఎదురై నవాడుమాధవన్ అనే అమాయక గిరిజనుడు మాధవన్ ఆ ఊళ్ళోని వృద్ధ దంపతుల ఒక్కగానొక్క కొడుకు. మాధవన్ కట్టెలమ్ము ఊరికి తిరిగి వస్తున్న ఆ సాయంత్రం నౌకరు కరన్ అతన్ని కలిసి మాంసపు విందుకు ఆ రాత్రి రావాలని బలవంతంగా ఒప్పించాడు.

ఆ రాత్రి విందు మిషతో మాధవన్‌ను ఊరికి మైలు దూరాన గల మచ్చాని నది ఒడ్డుకు తీసుకెళ్ళారు నౌకరు అప్పటికే పంకా, కువార్‌లు అక్కడ సిద్ధంగా ఉన్నారు. చీకటిగా ఉన్న ఒకచోట మాధవన్‌ను హత్యచేస్తున్నారు కరన్ సరిగ్గా అదే సమయంలో గొడ్డలితో కువార్ అతన్ని వంపాలనిచెప్పాడు మాధవన్‌భయంగా పరుగెత్తుతున్నా తరిమితరిమి ముగ్గురూ కలిసి అతని తలను మొండాన్ని వేరు చేశారు.

మొదట ఇది మామూలు హత్యగానే అనుకున్నాము, అతర్వాత ఇదికుట్రలో చేసిన నరబలి అని వెల్లడయింది అని చెప్పారు శ్రీ దాస్, మాధవన్ తలను ఇంటికి తీసుకు వెళ్ళే పూజా సంతరం కువార్ పెరట్లో పాతి పెట్టారని, ఆ తరువాత పోలీసుల దర్యాప్తులో ఆ తలను కనుగొనడంజరిగిందని ఆయన వివరించారు.

ఆంధ్ర విశ్వాసాలు మూఢనమ్మకాలు వీటికి కారణమని ముఖ్యంగా మధ్య ప్రదేశ్‌లోని ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో పరూలనే మాంత్రికులు ఈసంఘటనల వెనుక ఉంటారని శ్రీ దాస్ అన్నారు.

వైమానికదళం సిబ్బందికి గ్రూప్ ఇన్స్యూరెన్స్ పథకం

పదాతిదళం, నౌకాదళాలకు కూడా వర్తింపజేసేందుకు ఎల్. ఐ. సి. యోచన

న్యూఢిల్లీ, నవంబర్ 9 (యు.ఎన్.ఐ.)

భారత వైమానికదళంలోని అన్ని తరహాల సిబ్బందికీ శాంతి సమయంలోనూ, యుద్ధకాలంలోనూ, సంభవించే ప్రమాదాలకు సంబంధించి ఇన్స్యూరెన్స్‌కు జీవిత బీమాసంస్థ ప్రప్రథమంగా అవకాశాన్ని కల్పిస్తూ ఇన్స్యూరెన్స్ వ్యాపారంలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టింది.

వైమానికదళం గ్రూప్ ఇన్స్యూరెన్స్ పథకానికి ఇటీవలనే ఎయిర్ చీఫ్ మార్షల్ శ్రీ బి. పి. మెహరా ప్రారంభోత్సవం చేశారు. ఈ పథకం వైమానికదళంలోని అన్ని తరగతుల సిబ్బందికీ వర్తిస్తుంది.

పదాతిదళం, నౌకాదళం సిబ్బందికి కూడా జీవిత బీమా పథకాలకు ప్రవేశపెట్టాలని జీవితబీమా సంస్థ యోచిస్తున్నది.

అలహాబాదులో సాధు సమ్మేళనం

అలహాబాద్, నవంబరు 9 (యు.ఎన్.ఐ)

అఖిలభారత సాధు సమ్మేళనం ఈనెల 22,23 తేదీలలో ఇక్కడ జరుగుతుందని కార్యనిర్వాహకులు తెలిపి చేశారు.

శ్రీకాకుళం జిల్లాకు భారీవర్షాల సూచన

హైదరాబాద్, నవంబర్ 9 (పి.టి.ఐ)

విశాఖపట్టణానికి తూర్పున దాదాపు 80కిలోమీటర్ల దూరంలో బంగాళాఖాతంలో కేంద్రీకృతమైఉన్న వాయుగుండం పశ్చిమ నిలకడగా ఉండిపోయిందని ఇది మరి కొంత బలహీనమై నేటి రాత్రి ఉత్తర ఆంధ్రకోస్తాను కోనింగపట్టణం సమీపంలో దాటగలదని వాతావరణ పరిశీలన కార్యాలయం వారు నేటి సాయంత్రం తెలిపి చేశారు.

ఈవాయుగుండం ప్రభావం శ్రీకాకుళం జిల్లాలో వచ్చే 24 గంటలలో కొన్ని స్థలాలలో భారీ వర్షాలు కురియవచ్చును.

పగోడాల పునరుద్ధరణకు భారతదేశ సహాయం

న్యూఢిల్లీ, నవంబరు 9 (యు.ఎన్.ఐ)

పాగాన్‌లో ఇటీవల సంభవించిన భూకంపంవల్ల శిథిలమైనపగోడాలపునరుద్ధరణకై భారత ప్రభుత్వంతరపునరంగూన్‌లోని భారత రాయబారి శ్రీ ఎస్. పి. అలెగ్జాండర్ బర్మాసాంస్కృతిక వ్యవహారాల శాఖమంత్రి యు. ఎ. మౌంగ్‌కు ఇరవై ఐదువేల రూపాయల చెక్కును బహూకరించారు.

నేడు సిరియా మంత్రి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, నవంబర్ 9 (పి.టి.ఐ)

ఐదురోజుల పర్యటనపై సిరియా ఉపప్రధాని విదేశాంగమంత్రి అయిన అబ్దుల్ హలీమ్ ఖాదమ్ రేపు ఇక్కడికి వస్తున్నారు.

ఎరేజింగుల అమ్మకము

తెప్ప, బూడిదమరియు కార్టిన పెట్టెలు ఇనుక ఎరేజింగులను సాంవత్సరిక కాంట్రాక్టు పద్ధతిపై తొలగించాలని అభిలషించే వ్యక్తులు హెండరు పాత్రలను రు 5/-లనుతోక్కించి లేదాబోట్టులలో జగాదెర్లించికమిషనర్ మేనేజర్, ఎసర్స్ ప్రాగాటూల్స్ లిమిటెడ్, సికింద్రాబాదు-3 నుండి పొందవచ్చును. అప్పజెప్పుకరించుటకు ఆఖరు తేదీ 25-11-1975

కాపీరైట్ హెచ్చరిక ప్రకటన



ఇందుకు సంబంధించిన వారందరికీతెలియ చేయునదేమన ప్రపంచ ట్రాక్టరింగు మెకర్స్ శ్రీకృష్ణా బీడీ కంపెనీ, ఓల్డబజార్ కరీంనగర్, జిల్లాకరీంనగర్ (ఆం.ప్ర) పేరులో కాపీరైట్ చేయబడినది. మరియు దీనికి సంబంధించిన హక్కులన్నీ వీరివే.

పై కాపీరైటును ఇతరులు ఎవరైనా అతిక్రమిస్తే భారత కాపీరైటు చట్టం 1957 ప్రకారం మరియు సంబంధించిన ప్రావిజనుల ప్రకారం తగిన పరిహారం కోసం చర్య తీసుకొనబడును.

ప్రజలందరూ తదనుగుణంగానడుచుకొనగలరు.

ఆర్. డి. సిన్హా
దిగ్లోబ్ ట్రేడింగ్ కంపెనీ, పేటెంట్ అండ్ ట్రేడ్‌మార్క్స్ అటార్నీస్
వినాయకరావు బిల్డింగ్స్,
హైదరాబాదు-500001 మొజంజాహిమార్కెట్, హైదరాబాద్-500001
తేది : 11-10-75 ఫోను : 44853

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్
హైదరాబాదు-500762

టెండరు ప్రకటన నెం. ఎన్.ఎఫ్.సి/జిఎ/4/14/75

హైదరాబాదు-500762, మౌలాలిలో న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ వద్ద గల క్రింది తెల్పిన పనులకు ఇట్టి వివరమిగువనులపనిచేయుటలో అనుభవజ్ఞులైన కేటరింగ్ కంట్రాక్టర్లనుండి భారత రాష్ట్రపతి తరపున సీలుచేయబడిన టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

వివరము	టెండరు డాక్యుమెంటు ఖరీదు
మామూలుగా పనిచేసే ఎస్ఎస్‌సి ఉద్యోగులు మరియు రోజంతా పనిచేసే షిఫ్టుల అవసరాలను తీర్చుటకు క్యాంటీన్ నడుపుటకు	రు 1/-

2. టెండరు డాక్యుమెంట్ల ఖరీదును సికింద్రాబాదు జి పి ఓ లో చెల్లించునట్లు అకౌంట్స్ ఆఫీసర్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, హైదరాబాదు-500762పేరిట వ్రాసిన డ్రాఫ్ట్ ఇండియన్ పోస్టల్ ఆర్డర్లు మాత్రమే అంగీకరించబడును. (వాపసు ఇవ్వబడదు)

3. నిబంధనలు మరియు టెండరు డాక్యుమెంట్లను సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, మౌలాలి, హైదరాబాదు-500762నుండి 13-11-75 నుండి 18-11-1975 వరకు పనిచేయు ఏర్పాటైన ఉదయం 9-30మరియు 15-30 మధ్య పేర్కొన్నట్టి ఖరీదును చెల్లించి పొందవచ్చును. ఆసక్తిగల టెండర్లు ఇట్టి పనులను చేయుటలో సాంకేతిక పరిజ్ఞాన నిర్వహణనిపుణ్యత తెల్పే బుజువును టెండరు డాక్యుమెంట్లకై పంపే సరఫరాలో జతపరచి పంపాలి.

4. టెండర్లు సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, మౌలాలి, హైదరాబాదు-500762, ఆంధ్రప్రదేశ్ వారిచే 20-11-1975 మధ్యాహ్నం 15-00 గంటల వరకు స్వీకరించబడును. మరియు అదే రోజున 15-30గంటలకు హాజరయ్యే టెండర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

ఆంధ్ర తమిళనాడు మధ్య లారీల రవాణాకుకొత్తరూట్లు

మద్రాస్, నవంబర్ 9 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ తమిళనాడు మధ్య ప్రస్తుతంకల లారీ రవాణా సౌకర్యాలను పెంచేనిమిత్తం మరికొన్ని కొత్త బస్ రూట్లను ప్రత్యేకించడానికి ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలు ఒక అంగీకారానికి వచ్చాయి

ఈ ఒప్పందాన్ని అనుసరించి ఈ రెండు రాష్ట్రాలలోఒక్కొకదానిలో ఐదు చొప్పున కొత్త రూట్లను లారీల రవాణాకై పనుమతిస్తారు. తమిళనాడునుండి ఆంధ్రకుఅడేకు వెళ్ళే బస్సుసర్వీసుల సంఖ్యను కొమ్మిదికి పెంచుతారు.

గ్రామ స్వరాజ్య సాధనకు మంత్రి నరసారెడ్డి పిలుపు

ఆదిలాబాద్ నవంబర్ 9

ఆదిలాబాద్‌జిల్లా గిమ్మ గ్రామంలో పంచాయతీరాజ్ ఉత్సవాలకు రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. గ్రామీణ చేతివనులు కళలను గురించి ప్రసంగిస్తూ ఈ ఉత్సవాలు జరుపుకోవడంవల్ల జాతిపిత గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం ఏర్పడుచుకోవాలని చెప్పారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. నరసింహారెడ్డి ఈ ఉత్సవ సమావేశానికి అధ్యక్షత వహించారు. విధానమండలి ఉపసభాపతి శ్రీ సయ్యద్‌మహాశీల్ షా శాసనసభ్యుడు శ్రీ మసూద్ అహమ్మద్‌ఖరీద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అర్జునరావు జిల్లా సహకారబ్యాంక్ అధ్యక్షుడు శ్రీ విఠల్ రావు తదితరులు సభలో ప్రసంగించారు.

గిమ్మలోని హరిజన గిరిజన కాలనీకి మంత్రి శ్రీ నరసారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.80 మంది హరిజనులకు ఇండ్లను కేటాయించారు. జిల్లాలో ఉత్తమ మహిళా మండలిగా ఎంపికైన మావలం గ్రామ మహిళామండలికి ఆయన 400 రూపాయల నగదు బహుమతిని అందచేశారు: సేవా గ్రామ మహిళామండలికి 2540 రూపాయల విలువగల గొర్రెలను పంచిపెట్టారు. పది మంది హరిజన బాలలకు దుస్తులు, పంచిపెట్టారు. కోరడ్, అనుకుంట, జైనథ్ గ్రామాలలోని చెనుకబడిన తరగతులవారికి హరిజన గిరిజన కులాలవారికి 50 ఇండ్లస్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఆదిలాబాద్, కప్పర్‌దేవి, తంతోలి, జామ్సి కుద్ద, హాదిఘాట్ లోధునర్ గ్రామాలలోని 22 మందికి 182 యెకరాల భూమిని పంచిపెట్టారు. పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ సి.రామచంద్రారెడ్డి అతిథులకు స్వాగతము చెప్పారు. జిల్లాకలెక్టర్ శ్రీ కె.సి. మిశ్రా ఈకార్యక్రమాలకు హాజరైనారు.

పెద్దపూర

పెద్దపూర పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం సమితి అధ్యక్షుడు శ్రీ ఎం.రామణారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగినది.

పంచాయతీరాజ్ రజతోత్సవాలగురించి ఆయన వివరించారు.

నెల్లూరు జిల్లాలో 5 వేలమంది పేదలకు భూముల పట్టాలు

పొదిలి, నవంబర్ 9 (యు.ఎన్.ఐ)

కోస్తాజిల్లాల ప్రణాళికాభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి భవనం జయప్రద నేడిక్కడ 15వందల మంది పేదలకు 18 వందల హెక్టార్ల భూమిని 2200 మందికి ఇళ్ళస్థలాలను పంచిపెడుతూ పట్టాలిచ్చారు మరో 74 మంది భూముల యాజమాన్య హక్కులను ధ్రువీకరిస్తూ పట్టాలిచ్చారు. ఆమె నిన్న పొదిలి, కనిగిరి కందుకూరు లలో మొత్తం 5వేలమంది పేదలకు 6వేల ఎకరాల బంజరుభూములను పంచిపెడుతూ పట్టాలిచ్చారు.

విశాఖ జిల్లాలో త్వరలో మరికొన్ని పోస్టాఫీసులు

పి. ఎం. జి. ప్రకటన

విశాఖపట్టణం, నవంబరు 9 (యు.ఎన్.ఐ)

విశాఖపట్టణం జిల్లాలోనూ, హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోను మరికొన్ని పోస్టాఫీసులను నెలకొల్పునున్నట్టు ఆంధ్రా సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ పి. ఎస్. రాఘవాచారి నేడిక్కడ తెలిపారు.

10 లక్షల డాలర్ల వజ్రాల ఉంగరాన్ని తిప్పి పంపిన నటి

జోహన్‌స్‌బర్గ్, నవంబరు 9 (ఎ.పి)

14 నెలలపాటు విడిపోయి గత నెల 10న రిచర్డ్‌బర్టన్‌ను తిరిగి వివాహంచేసుకున్న హాలివుడ్ అగ్రనటిఎలిజబెత్ టేలర్ తన భర్త రిచర్డ్ బర్టన్ పంపిన 10 లక్షల డాలర్ల వజ్రాల ఉంగరాన్ని తిప్పి పంపివేస్తూ దానికై బర్టన్ ఖర్చుచేసినడబ్బును ప్రజోపయోగకర కార్యానికై వినియోగించాలని కోరింది.

"నాకోసం ఇంత విలువైన ఉంగరాన్ని ఇవ్వదలచినందుకు బర్టన్‌కు నాకృతజ్ఞతలు కాని ఆయన నన్నింకా ధన ప్రలోభానికి గురిచేయనక్కరలేదు. నాకు తన ప్రేమను అందచేస్తేచాలు. నాకు ఇప్పటికే అలాంటి ఒక ఉంగరం లభించింది. మరొక నాకు అక్కరలేదు, దేమిద్దరం కానానేలో ఒక ఆస్పత్రి నెలకొల్పాలని అనుకున్నాం. దానికోసం ఈ డబ్బును వినియోగిందాల్సిందిగా ఆయనను కోరుతున్నాను. అని ఎలిజబెత్ టేలర్ బర్టన్ సహాయకుడుగా వచ్చిన గాలిన్ డిబెకర్‌కు తెలియజేసింది.

బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ లక్ష్యాలపై సయీమ్ ప్రకటన

ఢాకా, నవంబరు 9 (యు.ఎన్.ఐ)

బంగ్లాదేశ్ అధ్యక్షుడు జస్టిస్ ఎ.ఎమ్. సయీమ్ నేడొక ప్రకటనచేస్తూ తమ తాత్కాలిక ప్రభుత్వ లక్ష్యం ప్రజా ప్రతినిధులకు అధికారాన్ని అప్పగించడమేనని తెలియజేసినట్టు నేటి సాయంత్రం బంగ్లా రేడియో తెలియ చేసింది.

బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ సయీమ్ నేటి సాయంత్రం విదేశ మంత్రిత్వశాఖల కార్యదర్శులతో సమావేశమై తమతాత్కాలిక ప్రభుత్వ ఆశయాన్ని వివరించారు. ఈ ఆశయాలను నెరవేర్చేదానికై అధికారులు కృషిచేసి ప్రజల మన్ననపొందాలని ఆయన కోరారనికూడా రేడియో తెలియ చేసింది.

నేడు సిరియా మంత్రి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, నవంబర్ 9 (పి.టి.ఐ)

ఐదురోజుల పర్యటనపై సిరియా ఉపప్రధాని విదేశాంగమంత్రి అయిన అబ్దుల్ హలీమ్ ఖాదమ్ రేపు ఇక్కడికి వస్తున్నారు.

మున్సిపల్ కౌన్సిలు కార్యాలయము, బోధన్

నెం. బి. 2-1840/74 తేదీ 5-11-1975

టెండరు ప్రకటన

1. క్రింద తెల్పిన షెడ్యూలులోగల వివరాల ప్రకారం కెమికల్స్ (రసాయనములు)ను సరఫరాచేయుటకు 25-11-1975 తేదీ మధ్యాహ్నం 3-30 గంటల వరకు కమీషనర్ మున్సిపల్ కౌన్సిలు, బోధన్, నిజామాబాదు జిల్లా వారిచే తమ కార్యాలయములో టెండర్లు స్వీకరించెదరు.

2. టెండరు కమీషనర్, మున్సిపల్ కౌన్సిల్, బోధన్ వారిచే అదే రోజున సాయంత్రం 4.00 గంటలకు పై తెల్పిన పదేశంలో తెరువబడును. టెండర్లు తెరిచే సమయంలో టెండరరు లేదా వారి ఆమోదిత ప్రతినిధులు హాజరు కావచ్చును.

వరుస నెం.	వస్తువుల వివరం	కావలసిన సుమారు క్వాంటిటీ	స్పెసిఫికేషన్ లేదా వివరాలు	డిపాజిట్ చేయవలసిన దరావతు మొత్తం	సరఫరాకు కాంట్రాక్టు అనుమతింపబడిన గడువు	గడువు	కాంట్రాక్టు రిటర్నులు
1	2	3	4	5	6	7	8
1.	బ్లీచింగ్ పౌడర్	2,00 ఎం. టన్నులు	33% క్లోరిన్‌కు తక్కువ లేకుండా	వస్తువుల అంచనా విలువలో 2½%	సరఫరా ఆర్డరు నుండి ఒక వారం	—	—
2.	అలం పెర్రిక్	2,00 ఎం. టన్నులు	17%కు తక్కువ లేకుండా (ఐ ఎస్.299/1962 రివైజ్డ్)	—డిటో—	—డి—	—	—

3. సరఫరాలో నున్న వస్తువుల గవర్నమెంట్ రేటు కాంట్రాక్టుచే గవర్నీచేయబడితే సదరు రేటు కాంట్రాక్టు దరు పేర్కొనాలి.

4. అడ్వాన్సు చెల్లింపబడదు. కాని వస్తువులన్నిటిని సరఫరా ఉత్తర్వులో పేర్కొన బడిన గడువు లోపలిగా ఆమోదిత సరఫరా దారు తమ స్వంత ఖర్చులు బాధ్యతపై వాటరీ వర్క్స్, బోధన్ మున్సిపాల్టీకి ఎస్. ఓ. ఆర్." ద్వారా చేర్చాలి.

5. ఇండెంటర్ సంతృప్తి మేరకు వస్తువులన్నిటి సరఫరా చేసిన తదుపరి తనకి విమర్శల పైకం చెల్లించబడును. సరఫరా చేయబడిన వస్తువులు సక్రమంగా లేని పక్షంలోనూ లేదా టెండరు వస్తువుల స్థాయికి లేదా ఆమోదిత నమూనాలకు సమంలోను సరఫరాదారు తిరిగి సదరు వస్తువులను తన స్వంత ఖర్చులపై ఈ కార్యాలయము నుండి తీసుకొని వెళ్ళాలి. ఇతర వివరాలు లేదా ఎంక్వయిరీని ఈ కార్యాలయపు పెట్టెలో చేసికొనవచ్చును.

6. దరావతు పైకాన్ని డిమాండ్ డ్రాఫ్ట్‌గా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, బ్రాంచి,బోధన్‌లో చెల్లించునట్లు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కౌన్సిల్, బోధన్ పేరిట పంపాలి.

సం/- టి లక్ష్మణరావు
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్
మున్సిపల్ కౌన్సిల్ బోధన్

మేలైన రీఫిల్‌ను ఎంపిక చేసుకోండి
WILSON
REFILLS
మీరు దేనినైనా ఎంపికచేసుకోండి! కాని విల్సన్ నుండి ఎంపికచేసుకొంటేనే మంచిది. విల్సన్ డాక్యుమెంటరీ మెటల్ రీఫిళ్ళకు అదనంగా ప్రత్యేకింపబడిన స్టాండర్డు బిప్‌లుగలవు. అధునాతన స్విస్ యంత్రాలపై తయారుచేయబడిన ఈ రీఫిళ్ళు తయారీలోపాలకు సంబంధించి పూర్తిసంతృప్తానికి గ్యారంటీఇవ్వబడినవి. ప్రమబద్ధమైన ఎలాస్టిక్‌లక్షణాలువుండటంవలన సిరాకక్కుడు మరియు మీరు వ్రాసేటప్పుడు ముద్దపడదు.
విల్సన్ జాటర్ రీఫిల్స్
విల్సన్ ప్లాస్టిక్ డీలక్స్ రీఫిల్స్
Distributors:- KIRON & CO.,
73/75 Shamset Street, Bombay 400 002. Tel: 324432
SANG

3వ వారం

జాతరోహన్ సమర్పించు

ఫెయర్ ఈజ్ దికీ'

(పానావిజన్ అండ్ టెక్నికలర్)

జారీమ్యూసెస్, సూపర్ కెండర్

శ్రీనివాస-35 ఎం.ఎం

నారాయణగూడ, హైదరాబాద్

3 ఆటలు: 3-30, 6-30, 9-30.

అడ్వాన్స్ బుకింగ్: 12 నుండి 2 గంటలు & 4 నుండి 8 గంటలు.

నేడే చూడండి

రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30

రంజన్ మూవీస్

చీకటి-వెలుగులు

(ఈస్ట్‌మన్ కలర్)

జా: కృష్ణ, వాణిశ్రీ, విజయనిర్మల

నోబుల్ — మల్లెపల్లి, కృష్ణా, నల్గొండ

అమర్ — చిలకలగూడ, నాగార్జున, మిర్యాలగూడ

జి. ఆర్. టాకీస్-హనుమకొండ

నేడే చూడండి — నేడే చూడండి

రోజూ 3 ఆటలు ఉ. 2-30, 6-15, 9-30



యన్.వి.సుబ్బరావు సమర్పణ

యన్.వి.యస్.పిలడక్షన్స్

విధాత్రి-విలకమ్మ

అల్లూరి వెంకటేశ్వరులు — పోలుకరపు కృష్ణానందరావు

శ్రీవాణీనివాస్ ఫిలిమ్స్ (శ్రీ సాలిన్ ఫిలిమ్స్)

ప్రభాత్ — హైదరాబాద్ | రీగల్ — కైరతాబాద్ | అంజలి — సికింద్రాబాద్

లక్ష్మి-వరంగల్ | ప్రభాత్-ఖమ్మం

అడ్వాన్స్ బుకింగ్:- "ప్రభాత్"లో రోజూ ఉ. 11.00 గంటల నుండి మ. 1.00 గంట వరకు సా. 4.00 గంటల నుండి 8.00 గంటల వరకు పై తరగతులకు కలదు.

తీర్పు

సుదర్శన్-35ఎం.ఎం.

ఎయిర్ కూలర్, హైదరాబాద్

రాజేశ్వర్

సికింద్రాబాద్

దుర్గాకళామందిర్-వరంగల్

14వ తేదీ నుండి సాగర్

హైదరాబాద్

ముందుగా చేసుకొన్న ఏర్పాటుల్ల 14వ తేదీనుండి సాగర్ (అలీబ్) హైదరాబాద్‌లో ప్రదర్శించబడును.

విజయవంతమైన

14వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30

సమర్పణ:- "తీర్పు" కంచనంది బహుమతి ప్రదానోత్సవం మరియు "తీర్పు" అంకితోత్సవం ప్రత్యేక రీతిలో హైదరాబాద్ "సుదర్శన్" 35 ఎం.ఎం. లోను "రాజేశ్వర్" సికింద్రాబాద్‌లోనూ ప్రదర్శింపబడును.

కేంద్ర డిప్యూటీమంత్రి శ్రీ వేదబ్రతి బారువా ఈ నెల 6న కంపెనీల సెక్రటరీల సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం

సంబంధాల పునరుద్ధరణకై రష్యాకు చైనా సూచన

అక్టోబరు విప్లవదినోత్సవ సందర్భంగా అభినందిస్తూ సందేశం

మాస్కో, నవంబరు 9 (ఎ.పి.రాయిటర్) చైనా రష్యాల మధ్యగల సరిహద్దు వివాదాలను సంభాషణల ద్వారా పరిష్కరించుకొని తమిదువురి మధ్య సత్సంబంధాలు స్నేహ సహకారాల పునరుద్ధరణకు తర్వాయి గైకొనాలని సూచిస్తూ చైనా ప్రభుత్వం రష్యాకు ఒక సందేశాన్ని పంపింది. బోల్షెవిక్ అక్టోబరు విప్లవం 61వ వార్షికోత్సవాల సందర్భంగా అభినందనలు తెలుపుతూ చైనా ఈ సందేశాన్ని పంపింది.

ఈ సందేశ పాఠాన్ని రష్యా అధికార వార్తా సంస్థ టాస్ ప్రసారం చేసింది.

మాస్కోలోని చైనా అధికారులు కూడా ధ్రువీకరించారు. ఈ సందేశం గత ఏడాది కంటే పరిమాణంలో అతిచిన్నది. గత ఏడాది సందేశంలో ఉభయ దేశాలమధ్య విద్యుద్ధ ఒడంబడికను చైనా సూచించింది. అది అప్పట్లో తీవ్ర సందలనాన్ని కలిగించింది.

ఈ ఏడాది సందేశ పాఠం ఇలా ఉంది.

"సిద్ధాంతాలకి సంబంధించిన అంశాలపై ఉభయ దేశాల మధ్యగల విభేదాలు శాంతి సహకార సూత్రాలపై ఆధారపడి అభివృద్ధి ఒందవలసిన సాధారణ స్నేహ సంబంధాలకు అవరోధం కారాదు"

"పరస్పర అవగాహనద్వారా, ఉభయుమధ్య సమాన హోదాలో తర్కం ద్వారా సరిహద్దు సమస్యలను పరిష్కరించుకోవాలి. ఆ విధంగా మన ఉభయులమధ్య మంచిరుగుపొరుగు సంబంధాలు స్నేహ సహకారాలు పెంపొందించుకోవాలి"

ఇక్కడ తర్వాత పరస్పర అవగాహన అన్న పదాన్ని 1963లో కొసిగిన్ చౌఎన్‌లైల మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఉద్దేశించి ప్రస్తావించడం జరిగింది. మాస్కో-పెకింగ్‌ల మధ్య వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి ఉద్దేశించి ఆ ఒప్పందం కుదిరింది.

నల్లగొండలో హరిజన హాస్టలు ప్రారంభోత్సవం

నల్లగొండ, నవంబర్ 9

సాంఘిక సంక్షేమమంత్రి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి ఇటీవల నల్లగొండలో 41 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన షెడ్యూల్డు తరగతుల బాలల హాస్టలికు ప్రారంభోత్సవం చేశారు. రామన్నపేటలో 29 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలకు కూడా ఆయన ప్రారంభోత్సవం చేశారు.

రామన్నపేటకు చెందిన హరిజన చేరి లోమ, మోతుకూడు సమితికి చెందిన కొడగడపలోను ఆయన రాహదారుల నిర్మాణానికి సంబంధించిన శ్రమదాన పథకాలకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా మోతుకూడులో జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, బలహీన వర్గాల సంక్షేమ పథకాల అమలుకు పంచాయితీ సంస్థలన్నీ కృషిచేయాలని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి నల్లగొండజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. రంగారెడ్డి అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ పి. రామచంద్రం ప్రసంగించారు. సమితి అధ్యక్షుడు శ్రీ కె.రామచంద్రారెడ్డి సభికులకు ఆహ్వానం పలకారు పరికారు. రామన్నపేటలో కూడా ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

హరిజన చేరిలో ఆయన 50 మంది హరిజనులకు, ఇటీవలబ్బందావనంకాలువ నీరు పిడుదల సందర్భంగా మునిగిపోయిన ఇంత పునర్నిర్మాణానికై ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున వంచిపెట్టారు.

నల్లగొండ సహకారకేంద్ర బ్యాంకుఅధ్యక్షునిగా రౌతు రాజేశ్వరరావు

నల్లగొండ, నవంబర్ 9

ఆంధ్ర ప్రదేశ్ కాడీ బోర్డు కార్యదర్శి శ్రీ రౌతుతేశ్వరరావును నల్లగొండలోని సహకారకేంద్రబ్యాంక్ అధ్యక్షునిగా నియమించారు. ఉపాధ్యక్షునిగా శ్రీ కె.వి. నరసింహారెడ్డిని నియమించారు. శాసన సభ్యులు మువారి ఎం. కమలమ్మ శ్రీ వి. చంద్రావతి, శ్రీ మోదుగాంనరసయ్య (కట్టంగూర్) శ్రీ జాన్ అన్సారీ (నల్లగొండ) శ్రీ కె. వెంకటరాములు (సూర్యాపేట) సభ్యులు.

ఖమ్మం విద్యా సెమినార్

ఖమ్మం, నవంబర్ 9

విద్యాబోధనలో ఉపాధ్యాయులు నిజాయితీతో వ్యవహరించాలని, విద్యార్థుల కీరాన్ని తీర్చి దిద్దడానికి శ్రమపడి పని చేయాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ సాగి సూర్యనారాయణ రాజు ఇటీవల ఖమ్మంజిల్లా విద్యా సెమినార్‌కు ప్రారంభోత్సవంచేస్తూ అన్నారు.

బాలబాలికలు, యువతీ యువకులలో ఆంతర్శక్తులను పెంపొందించడంలో వారి తల్లిదండ్రులుకీ, ఉపాధ్యాయులకీ ప్రధాన బాధ్యతఉని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి జిల్లాకలెక్టరు శ్రీ ఏ. వి. ఆర్. కె. ప్రసాద్ అధ్యక్షత వహించారు. విధాన పరిషత్ సభ్యులు శ్రీ పి. రామబ్రహ్మం, ప్రాథమిక పాఠశాల ఆదనపు డైరెక్టర్ శ్రీ ఖాదీర్ బేగ్, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ భువనసుందరరెడ్డి ప్రసంగించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ డి. సుబ్బారావు సభికులకు స్వాగతం పలికారు. స్కూళ్ల గైడెడ్ ఇనస్పెక్టర్ శ్రీ ఏ. రామకోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

నల్లగొండ జిల్లాలో గ్రంథాలయ సంస్థకు హెచ్చింపునకు సూచన

నల్లగొండ, నవంబర్ 9

జిల్లాలో స్థానిక సంస్థలు సమాజికసేవే గ్రంథాలయసంస్థకు రూపాయికి నాలుగు పైసలమంజీ అదు పైసలకు పెంచాలని నల్లగొండజిల్లా గ్రంథాలయసంస్థ ఇటీవల జరిపిన సర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానాన్ని తామోదించింది.

నల్లగొండలో గ్రంథాలయ సంస్థకు సమీపంలోగల ఆర్. టి. సి. వారి జిల్లా స్థలంలో గ్రంథాలయభవనాల నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని, ఆర్.టి.సి. చైర్మన్ శ్రీ నరసింగరావుని కోరాలనికూడ తీర్మానించారు శ్రీ కే. వి. రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

బలరాం మృతికి సంతాపం

హైదరాబాద్, నవంబర్ 9

మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ పి.బలరాం మృతికి సంతాపం వెల్లడిస్తూ ఇటీవల బ్యాంకర్స్ కమ్యూనిటీహాల్‌లో ఒకసమావేశం జరిగింది.

కార్మిక మంత్రి శ్రీ అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సర్వశ్రీ ఎన్. యాదగిరి, యస్. నల్లయ్య, జి. రామస్వామి, కాశీనాథ్, జయాచారి, బి. పాపయ్యవర్మా, జి. అమృతరెడ్డి, ఎం. నరసింహ, జి.సత్యనారాయణ ప్రభృతులు బలరాం సేవలను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు.

రచయిత్రులకు సాహిత్య అకాడెమీ నాటకాల పోటీ

హైదరాబాద్, నవంబరు 9

తెలుగు రచయిత్రులు వ్రాసిన "ప్రదర్శన యోగ్యమైన హాస్యరస ప్రధాన" నాటకాలలో ఉత్తమ నాటకానికి రెండు వొక్కటి రూపాయల బహుమతి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ నిర్ణయించింది. తెలుగు రచయిత్రుల సహకారంతో సిపారసుల మేరకు అకాడెమీ ఈ నిర్ణయం తీసుకుంటుంది.

ఈ నాటకం రెండుగంటలు ప్రదర్శించడానికి అనువుగా వుండాలి. అనువాదాలూ అనుసరణలూ పంపరాదు. 1976 ఏప్రిల్ 30వ తేదీలోగా రచయిత్రులు ఈపోటీకి తమ వ్రాసిన నాటకాల్ని పంపాలి రెండుమంచి అని అకాడెమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జడ్‌చర్లవద్ద తిరుపతి ఎక్స్‌ప్రెస్ ఆగే సౌకర్యం

జడ్‌చర్ల, నవంబర్ 9

తిరుపతివెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం రైల్వేవిభాగంవారు ఇటీవల జడ్‌చర్లలో వెంకటాద్రిఎక్స్‌ప్రెస్‌కు ఆపేసౌకర్యాన్ని కల్పించారు. ప్రత్యేకంగా ఇక్కడ ఆరోజుమంజీ సందర్భంలో జరిగిన ఉత్సవంలో గ్రామపంచాయతీ అధ్యక్షులు శ్రీ గుడ్వావిశ్వనాథం పూజా కార్యక్రమాలను నిర్వహించారు వార్డుమెంబరు సభ్యులు శ్రీ బిచ్చమ్ దేవ్. శాసనసభ్యుడు శ్రీ పి.నరసప్ప శాసనసభ్యుడు.

శ్రీ కె. కేశవులు, సమితి అధ్యక్షులు శ్రీ జె. రామానందరెడ్డి సమితి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జె. వెంకటయ్య యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed by K. M. Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press, 16 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publishers K. R. Nandagopal, I.M.E.E. Editor Gora Sastry.

కృష్ణా-గోదావరి డెల్టాలో 50 కోట్లతో పంట కాలువలకు సిమెంటు పని

న్యూఢిల్లీ, నవంబర్ 9 (యు.ఎన్.ఐ)

డెల్టా ప్రాంతాలలోని కృష్ణా గోదావరి నదీజలాల కేంద్రగల అన్ని పంట కాలువల సిమెంటు పనులను త్వరలో చేపట్టడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న ఇక్కడ తెలియచేశారు. ఈ కార్యక్రమాలకు యాభై కోట్ల రూపాయల మేరకు ఖర్చు అవుతుందని ఆయన విలేకరులకు తెలిపారు.

నాగార్జునసాగర్, పోచంపాడ్ ప్రాజెక్టుల్లోకి నీటి పారుదల సదుపాయాలు కేంద్రప్రభుత్వం మరో ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఆయన తెలియ చేశారు.

మెదక్ జిల్లాలో స్కూళ్లు ఊరేగింపు

సంగారెడ్డి, నవంబర్ 9

ఈ నెల 13వ తేదీ నుండి 16 వరకు మెదక్ జిల్లాలో స్కూళ్లు ఊరేగింపు నిర్వహించాలని కలెక్టర్ శ్రీ వి. చాంగనన్ అధ్యక్షతన జరిగిన జిల్లాఉత్సవాలసంఘం నిర్ణయించింది.

ఈ ఊరేగింపును సంగారెడ్డి స్టేడియం గ్రౌండ్స్‌లో కలెక్టర్ ప్రారంభోత్సవం జరుపుతారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి.నరసింహారెడ్డి 16వ తేదీనవీధోత్సవ ఉపన్యాసం ఇస్తారు. దాదాపు 510 మంది స్కూళ్లు, గైడ్లు ఇందులో పాల్గొనగలరని తెలుస్తున్నది.

సుదర్శన్ 70 ఎం ఎం

10, 11, 12, 13 తేదీలలో

రోజూ ఉదయం 11.15 గంటలకు

సుపుత్రుడు

జా. నాగేశ్వరరావు, లక్ష్మి, అంజలి.

సుదర్శన్-35 ఎం.ఎం

10, 11, 12, 13 తేదీలలో

రోజూ ఉ॥ 11.15 గంటలకు

ధర్మపత్ని

జా. శోభన్‌బాబు, మంజుల, జమున.

విజయవంతమైన 5వ సంయుక్తవారం

చలనచిత్రాలు శ్రీసారథి చలం కంబైన్స్

తోటరాముడు

వెంకటేశ — రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

ప్యారడైజ్

నవీన్-వరంగల్ | అశోక్-నిజామాబాద్

అడ్వాన్స్ బుకింగ్:- "వెంకటేశ" 11 నుండి 1 గంట. & నుండి 6 గంటలు "ప్యారడైజ్" ఆటల వేళల్లో.

విజయవంతమైన 9వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

కె.వెంకటరామరెడ్డి సమర్పణలో రవిరాజ్ కంబైన్స్

సంతానం-సౌభాగ్యం

శ్రీ వజ్రాలకేశవజయరామ దర్శకత్వంలో ఎస్.పి.కోదండపాణి

బాలాజీ — ముషీరాబాద్ | చిత్రాణి — సికింద్రాబాద్ | రాఘవమహల్ — ఖమ్మం

ప్రభాత్-నిజామాబాద్

నేడే చూడండి! — నేడే చూడండి!!

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో విజయవంతంగా నడుచుచున్న సెన్సేషనల్ జ్యోతిలక్ష్మి నటించిన కౌబాయ్ చిత్రం,

నిజయ్ సంగీతం రాజన్-నాగేంద్ర

అప్సర — లాలీపేట్ | రహత్ — హైదరాబాద్ | తాజ్ మహల్ — పద్మారావు

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మనోహర్-సికింద్రాబాద్

3.00, 6.30, 9.30

రాజరాజేశ్వరి-వరంగల్

— త్వరలో విడుదల

సుదర్శన్ 35 ఎం ఎం — ఎయిర్ కూల్డ్, హైదరాబాద్ | వీరా-ఎయిర్ కూల్డ్, కైరతాబాద్ | అలంకార్-సికింద్రాబాద్

ఉ॥ 11.45, 2.45, 6.15, 9.45 | 10.30, 2.00, 6.15, 9.15

కాకతీయ-వరంగల్ | అలంకార్-హనుమకొండ | అంబే-ఖమ్మం | వెంకటేశ్వర-మిర్యాలగూడ

అడ్వాన్స్ బుకింగ్:- అన్నిథియేటర్లలోనూ రోజూ ఉ. 11 గంటల నుండి మ. 1 గంట వరకు సా. 4 గంటల నుండి 8 గంటల వరకు పై తరగతులకు కలదు.